Toppersnotes®
Unleash the topper in you

# APPSC

## Group - I

Andhra Pradesh Public Service Commission

Volume - 9

**AP చరిత్ర , భౌగోళికం & ఆర్థిక వ్యవస్థ (AP History, Geography & Economy)**

SIERRA INNOVATIONS

# సూచిక


| S.N. | Content | P.N. |
|---|---|---|
| | **AP చరిత్ర, భౌగోళికం & ఆర్థిక వ్యవస్థ (AP History, Geography & Economy)** | |
| 1. | యూనిట్ - I (ప్రాచీన చరిత్ర) | 1 |
| 2. | యూనిట్ - II (మాధ్యమిక చరిత్ర) | 27 |
| 3. | యూనిట్ - III (ఆధునిక చరిత్ర) | 52 |
| | **ఆంధ్రప్రదేశ్ జాగ్రఫీ (AP Geography)** | |
| 4. | ఆంధ్రప్రదేశ్ ఉనికి - క్షేత్రీయ అమరిక | 104 |
| 5. | ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వ రూపం | 110 |
| 6. | ఆంధ్రప్రదేశ్ శీతోష్ణస్థితి | 114 |
| 7. | ఆంధ్రప్రదేశ్ నేలలు లేదా మృత్తికలు | 117 |
| 8. | ఆంధ్రప్రదేశ్ నదీవ్యవస్థ | 119 |
| 9. | ఆంధ్రప్రదేశ్ లో అడవులు-జీవవైవిధ్యత | 123 |
| 10. | ఆంధ్రప్రదేశ్ లో ఖనిజ సంపద | 130 |
| 11. | ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికరంగం | 133 |
| 12. | ఆంధ్రప్రదేశ్ లో సాగునీటి పారుదల విధానాలు | 139 |
| 13. | ఆంధ్రప్రదేశ్ - విద్యుత్ రంగం | 149 |
| 14. | ఆంధ్రప్రదేశ్ -పర్యాటక ప్రదేశాలు | 153 |
| 15. | ఆంధ్రప్రదేశ్ – జనాభా | 157 |
| 16. | ఆంధ్రప్రదేశ్ –రవాణా | 159 |
| 17. | ఆంధ్రప్రదేశ్ –వ్యసాయరంగం | 167 |
| 18. | 2024-25 ఏపీ ఆర్థికసర్వే ముఖ్య సమాచారం | 171 |

| ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ | | |
|---|---|---|
| 19. | **స్థూల ఆర్థిక విషయాలు**<br>➢ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదాయం మదింపు పద్ధతులు<br>➢ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల ఉత్పత్తి<br>➢ AP తలసరి ఆదాయం<br>➢ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విత్తం (PUBLIC FINANCE)<br>➢ ఏపీ బడ్జెట్ AP BUDJET | 172 |
| 20. | **ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరంగం**<br>➢ భూమి వినియోగం -తీరుతెన్నులు<br>➢ వ్యవసాయ కమతాలు<br>➢ వ్యవసాయ వాతావరణ మండళ్ళు<br>➢ ఆహార ఆహారేతర పంటలు- ధోరణలు<br>➢ ఉత్పత్తి - ఉత్పాదకత<br>➢ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అభివృద్ధి విధాన చర్యలు<br>➢ ఋతుపవనాలు - వర్షపాతం<br>➢ నీటిపారుదల - ప్రాజెక్టులు<br>➢ ఎరువులు (Fertilisers) -పురుగు మందులు (Pesticides)<br>➢ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ పరపతి భీమా సదుపాయాలు<br>➢ ఉద్యానవన అనుబంధ వృత్తులు<br>➢ పశు సంవర్ధక విభాగం (Animal Husbandry)<br>➢ మత్స్య పరిశ్రమ (Fisheries)<br>➢ అడవులు<br>➢ వన్యప్రాణి సంరక్షణ<br>➢ కీలక వ్యవసాయ పథకాలు - ప్రతిపాదనలు - 2024-25 & రాష్ట్ర అభివృద్ధి పథకాలు | 180 |

| | | |
|---|---|---|
| 21. | **ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి**<br>➢ రాష్ట్ర పారిశ్రామిక విధానం -పరిణామాలు<br>➢ పారిశ్రామిక అభివృద్ధి విధానాలు<br>➢ పారిశ్రామిక కారిడార్లు<br>➢ ప్రత్యేక ఆర్థిక మండళ్ళ ఏర్పాటు (Special Economic Zones)<br>➢ భారీ మధ్యతరహా పరిశ్రమలు<br>➢ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (MSME Sector)<br>➢ రాష్ట్ర ముఖ్యమైన పరిశ్రమలు<br>➢ గనులు మరియు ఖనిజ వనరులు<br>➢ చేనేత పరిశ్రమ - ఏపీ జిఐ ట్యాగ్లు<br>➢ పారిశ్రామిక విత్తం -ప్రత్యేక సహాయ సంస్థలు<br>➢ AP ఎగుమతి దృశ్యం (ఎగుమతి ప్రమోషన్ విభాగం). | 211 |
| 22. | **ఆంధ్రప్రదేశ్ సేవల రంగం**<br>➢ రవాణా<br>➢ విద్యుత్ రంగం (Electricity Sector)<br>➢ పర్యాటకం<br>➢ సమాచార సాంకేతిక పరిజ్ఞానం<br>➢ ఆంధ్రప్రదేశ్ విధానాలు | 248 |
| 23. | **ఆంధ్రప్రదేశ్ వివిధ అంశములు (Various aspects of Andhra Pradesh)**<br>➢ AP ప్రభుత్వ పథకాల జాబితా<br>➢ ఆంధ్రప్రదేశ్ ప్రజా పంపిణీ వ్యవస్థ<br>➢ ఆంధ్రప్రదేశ్ జనాభా (పేదరికం, ఉద్యోగం మరియు నిరుద్యోగిత<br>➢ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-స్వర్ణాంధ్ర 2047.<br>➢ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 & డవలప్మెంట్స్<br>➢ ఏపీ ప్రాధాన్యత అంశాలు<br>➢ 2024-25 ఆర్థికసర్వేలోనికొన్ని అంశాలు | 273 |
| | పరిచయం<br>ఆంధ్రప్రదేశ్ భౌగోళిక, జనాభా మరియు సామాజిక ఆర్థిక పరిస్థితులు. | |

# 1 CHAPTER

# ప్రాచీన చరిత్ర

## 1. పూర్వచరిత్ర

చరిత్రకారులు చరిత్రను రెండు భాగాలుగా విభజించారు.

1. చారిత్రక పూర్వయుగం: లిపిరాకముందు కాలాన్ని చారిత్రక పూర్వయుగం అంటారు.
2. చారిత్రక యుగం: లిపి వాడుకలోకి వచ్చిన తరువాత చారిత్రక యుగం అంటారు.

★ పనిముట్ల ఆధారంగా చరిత్రపూర్వయుగాన్ని పురాతత్వ శాస్త్రజ్ఞులు ముఖ్యంగా మూడు భాగాలుగా విభజించారు. అవి
ఎ) ప్రాచీన శిలాయుగం
బి) మధ్య శిలాయుగం
సి) నవీన శిలాయుగం.

**నోట్:** భారతదేశంలో సుమారు మూడు లక్షల ఏళ్ళ క్రితం పెస్టోసీన్ (హిమ) యుగంలో మానవులు ఉద్భవించారని భావిస్తున్నారు.

★ ప్రాచీన శిలాయుగం నుండి ఆంధ్రదేశంలో జనావాసాలు ఉన్నాయి. పురావస్తు పరిశీలనలో వందలాది ఆదిమానవుల ం స్థావరాలు బయటపడ్డాయి.

★ ఆంధ్రదేశంలో పరిశోధనలు జరిపినవారు – ఆల్బిన్, మిడోస్ టేలర్, పి.టి. శ్రీనివాస్ అయ్యంగార్, బ్రూస్‌ఫుట్, కాగ్లిస్ బ్రౌన్ డా॥ బి.ఆర్. సుబ్రమణ్యం, డా॥ పి.సుబ్రహ్మణ్యచారి.

### ప్రాచీనశిలాయుగం (పాలియోలిథిక్ ఏజ్):

ఈ యుగంలో మానవుడు నదీతీరాలలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కొండ గుహలలో నివసించేవాడు.

★ ఈ యుగంలో మానవుడు వాడే పరికరాలు రాళ్ళను చీల్చి తయారుచేసిన చేతి గొడ్డళ్ళు, బొరిగెలు ముఖ్యమైనవి.

★ కర్నూలు, కడప, గంటూరు, నెల్లూరు, అనంతపూర్‌లలో ఎ ాతరాతి పనిముట్లు అసంఖ్యాకంగా దొరికినవి.

★ కర్నూలు జిల్లాలోని బిల్లస్వర్గం (బిల్ల సొరంగం) ఇది ఒక ఎ ాతరాతి యుగ స్థావరంగా కనిపిస్తుంది. ఇచ్చట గుహలలో అనేక రకాల జంతు కళేబరాలు తలలులేకుండా దొరికినాం ు. అందువలన నాటికే మత విశ్వాసాలు ఉండవచ్చునన్న అభిప్రాయం ఉంది.

★ దక్షిణ పదంలో దొరికిన పాతరాతి పనిముట్లకు ఆఫ్రికాలో పాతరాతి పనిముట్లకు పోలికలు ఉన్నాయి.

★ పాతరాతియుగ మానవుడు నీగ్రిటో తెగలవారై ఉండవచ్చు.

### మధ్యశిలాయుగం (మిసోలిథిక్ ఏజ్):

★ ఈ యుగంలో వేటాడడం ద్వారా ఆహారం సంపాదించుకునేవారు.

★ స్ఫటికం, చెకుముకరాయి, గురువిందం వంటి అమూల్యశిలలతో కత్తులు, బొరిగెలు, గీకుడురాళ్ళు ముఖ్యమైనవి.

★ నెల్లూరు జిల్లా మున్నేరు నదీలోయలలో వేర్వేరు రకాల స్పటిక శిలాపరికరాలు 28 వరకు బ్రూస్ఫూట్‌కు లభించాయి.

★ ఈ యుగంలో చివరి దశలో చేతితో కుండలు తయారు చేసుకున్న జాడలు కనిపిస్తున్నాయి.

★ గిద్దలూరు, నాగార్జునసాగర్‌లలో ఈ యుగపు శిలాపరికరాలు దొరికినాయి.

### నవీన శిలాయుగం (నియోలిథిక్ యుగం):

★ ఆహార అన్వేషణ ముడి ఆహార ఉత్పత్తి దశకు పరివర్తన చెందిన యుగంను నవీన శిలాయుగం అంటారు.

★ ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలలో ఈ యుగపు పనిముట్లు దొరికినాయి.

★ ఈ యుగంలోనే స్థిరనివాసాలు ఏర్పర్చుకున్నట్లు తెలుస్తుంది .

★ బ్రూస్పుట్ అనంతపురం జిల్లాలోని 25 జనావాసాలను కనంగొన్నారు.

★ బృహత్ శిలాయుగపు అవశేషాలు నూతన శిలాయుగపు స్థావరాలలో ఉలవ, రాగి, పంటక్షేత్రాలు లభించడం జరిగింది .

★ ఇచ్చట పశుపోషణ ఆనవాళ్ళు బయటపడ్డాయి. ఉట్నూరు వద్ద బూడిద గుప్పలు బయటపడినాయి. (పశువులు పేడన ం కుప్పగా పోసి కాల్చడం జరిగింది).

★ థర్మోలు మినిసెన్స్ పద్ధతి ద్వారా కాల్చబడిన తేదిని, సమయాన్ని చెప్పేపద్ధతి. ఇది నవీనశిలాయుగపు కాలానికి చెందినవిగా గుర్తించారు.

★ గిద్దలూరు వద్ద ఒక విధమైన పాలరాతితో చేసిన కత్తులు లభించినవి.

★ ఈ యుగపు స్థావరాలు గుంటూరు జిల్లాలోని అమరావతి, నాగార్జున కొండ, ఉట్నూరు, ప్రకాశం జిల్లాలో కనిగిరి, దర్శి, వేమవరం, పూసలపాడు, కురిచేడు, అనంతపురం జిల్లా పాలవాయ, కర్నూలు జిల్లాలోని పాతిపాడు, బస్తిపాడులల లభించినవి.

### లోహయుగం (చాకోలిథిక్ యుగం):

లోహయుగంను రెండు భాగాలుగా విభజించారు.

1. రాగి, కంచుయుగం
2. ఇనుపయుగం

### రాగి, కంచుయుగం (తామ్రయుగం):

★ ఈ యుగంలో ప్రజలు రాతితోపాటు, రాగితో చేసిన పనిమంట్లు ఎక్కువగా వాడేవారు.

★ రాగితోపాటు కంచుకూడా వాడుకలో ఉంది.

★ వీరు గుండ్రని ఇళ్ళను నిర్మించేవారు. ఇంటి గోడలను బంకమట్టితో చేసిన ఇటుకలతో నిర్మించారు.

★ ఆంధ్రప్రదేశ్‌లో తామ్రశిలాయుగ ఆవాసాలు, నవీన శిలాయుగ ఆవాసాలు సమకాలీనాలు. అందుచేత వాటిని నవీన శిలాయుగ తామ్ర శిలాయుగ ఆవాసాలుగా పరిగణిస్తారు.

★ కర్నూలు జిల్లాలో పాతపాలు మొదలైన చోట్ల చిత్రాలంకృతి మృణ్మయ పాత్రలు లభించాయి.

★ కృష్ణాజిల్లా కేసరపల్లిలో రాగి పనిముట్లు దొరికినాయి.

**ఇనుపయుగం (అయోయుగం):**

★ ఈ యుగంలో మానవుడు ఇనుప పనిముట్లు, ఉక్కు తయారు చేయడం నేర్చుకున్నాడని శాస్త్రజ్ఞులు అంచనా.
డా॥ సంకాలియా అభిప్రాయం, ఆంధ్రదేశంలో మొట్టమొదట ఈ యుగంలోనే వరిని పండించి వరిని తినేవారని పురావస్తు శాస్త్రవేత్త డా॥ సంకాలియ అభిప్రాయపడ్డారు.

★ ఇనుప పనిముట్లు వాడుకంలోకి రావడంతో వ్యవసాయం చురుకుగా కొనసాగినట్లు తెలుస్తుంది. వరిని పండించి ఆహారంగా ఉపయోగించుకున్నారు.

★ అయోయుగపు స్థావరాల్లో నలుపు, ఎరుపు పాత్రలు ఎక్కువగా లభ్యం అయ్యాయి.

★ భారతదేశంలో అయోయుగం లేదా ఇనుపయుగం గురించి క్షుణ్ణంగా పరిశోధనలు జరిపినవారు. ఎన్. ఆర్. బెనర్జీ.

★ ఇనుపయుగ పరికరాలలో ముఖ్యమైనవి బొరిగెలు, బాణపు మొనలు, ఈటెలు.

★ ఈ యుగపు సంస్కృతులు ఆంధ్రదేశంలోని గుంటూరు జిల్లాలోని నాగార్జునకొండ వద్ద ఉన్నాయి.

★ ఆంధ్రదేశంలో అయోయుగంలో పట్టణ జీవితం అతివేగంగా విస్తరించింది.

★ ఈ యుగంలో అతిముఖ్యమైనది బృహత్ శిలా సంస్కృతి లేదా రాక్షసగుళ్ళ సంస్కృతి.

★ ఆంధ్రప్రదేశ్‌లో అయోయుగ స్థావరాలలో ముఖ్యమైనవి నాగార్జునకొండ, జొన్నవాడు.

**బృహత్ శిలాయుగం:** ఆంధ్రదేశంలో ఇనుప పనిముట్లు, ఆయుధాలు మిక్కిలి వింతైన సమాధులలో దొరికాయి. ఈ సమాధాలచే రాక్షసిగుళ్ళ లేక బృహత్ శిలలు అని అంటారు. వీటినే యోగాలిత్స్ అని కూడా అంటారు. ఈ సమాధులు ఇనుపయుగానికి చెందినవి.

★ ఈ సమాధులలో నలుపు, ఎరుపు వర్ణాలు గల మూడపెంకలు ఎక్కువగా దొరికాయి.

★ ఈ సమాధులు ఎక్కువగా బ్రహ్మగిరి, గుడివాడ, నాగార్జునకొండ, పత్తిపాడు మొ॥ ప్రాంతాల వద్ద బయటపడ్డాయి.

★ ఏలేశ్వరం దగ్గర ఒక సమాధిలో స్త్రీ, పురుష కళేబరాలు ఉన్న శవపేటిక దొరికింది.

★ ఆంధ్రదేశంలో ఇనుపయుగ రాక్షసిగుళ్ళు అనే సమాధులతో ముడిపడినట్లు తెలుస్తుంది.

★ రాక్షసి గూళ్ళు దాదాపు 12 రకాలు ఉన్నాయి.

★ చనిపోయినవారి స్మృతిని చిహ్నంగా శిలాస్థంబం నిలపడంబట్టి శిలా స్థంభాన్ని "మెన్‌హర్" అంటారు.

★ కృష్ణాజిల్లా దేవరాల ప్రాంతంలో ఇట్టివి కనిపించాయి.

**రాక్షసిగూళ్ళు రకాలు:**

1. సిస్ట్: ఇది మొదటి రకమైన సమాధి ఆకారం.

★ బండరాళ్ళు, గ్రానైట్‌తో శవపేటిక తయారుచేసి భూమిలో పాతిపెడతారు. ఈ శవపేటికపైన కప్పబడిన రాయికి రంధ్రం ఉంటుంది.
ఉదా: కు ఈ సమాధులు ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం తప్ప అన్ని ప్రాంతాలలో కనిపించాయి.

2. డాల్మన్: ఇది రెండవరకం శవపేటిక

★ ఇది 'సిస్ట్' రకానికి చెందినది. కాని భూమిలో పూడ్చరు. ఇది కృష్ణా, చిత్తూరు, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలో కన్పించాయి.

3. సార్కోఫగి: ఇవి మూడవరకం సమాధులు

★ ఇది కాల్చిన బంకమట్టి (టెర్రకోట)తో తయారుచేసిన శవపేటిక. ఈ శవపేటికను రకరకాలైన ఆకారాలతో తయారుచేసి కొన్నింటిలో కాల్చిన శవం అస్థికలు మరికొన్నింటిలో శవంపెట్టి పూడ్చిపెడ్తారు.
ఉదా: కు కర్నూలు జిల్లాలో గొర్రె ఆకారంలో ఈ సమాధులు కనిపించాయి.

4. మెన్విర్: ఇది నాలుగవ రకం సమాధి.

★ దీనిని భూమిలో పాతిపెట్టి ఆ సమాధిపై వివిధ ఆకారాల్లో గల 2 నుండి 6 మీ॥ పొడవు గల "స్తంభాలు" శిలలు పాతిపెట్టారు.

నోట్: యురేనియం డేంటింగ్ పద్ధతి: దీని ద్వారా శిలాజాల జీవితకాలాన్ని తెలుసుకోవచ్చు.

★ మానవుడు మొదట 'రాగి' లోహాన్ని ఉపయోగించాడు.

## 2. ఆంధ్రదేశ చరిత్ర

ఆంధ్రులు నివసించే దేశం కాబట్టి ఆంధ్రదేశం అనే పేరు వచ్చినట్లు స్పష్టంగా తెలుస్తుంది. అయితే వివిధ
చరిత్రకారుల ఆధారాలు, పురాణాలు, సాహిత్యం, జాతక కథలను అనుసరించి ఆంధ్రులు యొక్క నామము, జాతికి సంబంధించి విభిన్నరకాలైన కోణాలను గుర్తించాలి.

ఐతరేయ బ్రాహ్మణం: ఇది వేదయుగం నాటిది. క్రీపూ॥ 500 నాటిది. ఇది ఆంధ్రపదాన్ని జాతిపదంగా వాడింది. ఇది ఎంత ప్రాచీనమైందో ఆంధ్రజాతి అంత ప్రాచీనమైంది.

★ 'ఆంధ్ర' పదం దశపరంగా, జాతి పరంగా, భాషాపరంగా కూడా వర్తిస్తుంది.

★ 'ఆంధ్ర' అనే ప్రాకృత పదాన్ని సంస్కృతీకరించడం వలన 'అంధ్ర', 'ఆంధ్ర' అనే పదాలు ఏర్పడ్డాయి.

★ 'సూత్ర' సాహిత్యాన్ని రచించిన 'అపస్థంభుడు, ఆంధ్రుల గొప్పతనాన్ని వివరించాడు. నిఘంటవు రచయిత అయిన అవరసింహుడు, తాత్వికుడు అయిన 'దిగ్నాగుడు'. మాధ్యమిక వాదాన్ని ప్రతిపాదించిన నాగార్జునుడు వారందరూ ప్రాచీన ఆంధ్రుల గురించి వివరించారు.

★ ఇతిహాస పురాణాలు ఆంధ్రుల గురించి ప్రస్తావించాయి. క్రి.పూ॥ 256 నాటి 'అశోకుని' 13వ శిలాశాసనం, ఆంధ్రులు 'రాజవిషయం' మౌర్య సామ్రాజ్యంలో నివసించే వారుగా పేర్కొంది. మౌర్యసామ్రాజ్యానికి సరిహద్దు ప్రాంత వాసులుగా గుర్తించింది.

★ మొగస్తనీసు, ఏరియన్, టాలెమీ, ప్లినీ గ్రంథాల్లో ఆంధ్రుల ప్రస్తావనలున్నాయి.
మొగస్తనీసు: క్రీస్తుపూర్వం నాలుగవ శతాబ్దంలో మౌర్య ఆస్థానానికి గ్రీకు రాయబారిగా వచ్చిన "మొగస్తనీసు" ఆంధ్రులు గొప్ప సైనికబలమున్న వారని పేర్కొన్నాడు.

★ ప్లినీ 'తన' నేచురల్ హిస్టరీ' లో ఆంధ్రులు అందరూ గొప్ప ప్రాముఖ్యత సంతరించుకున్న వారిగా పేర్కొన్నాడు. ఈయన రచనలో వీరికి 30 కోటలు, ఒక లక్ష కౌసల్యం, రెండు వేల యుద్ధ సైనికులు, ఒక వెయ్యి ఏనుగులున్నట్లు మౌర్యుల తర్వాత ఆంధ్రులదే పటిష్టమైన సైన్యం కలవారని 'ప్లినీ' పేర్కొన్నాడు.

★ పేరు తెలియని గ్రీకు నావికుని రచన అయిన 'ఎర్ర సముద్రంపై దినచర్య' క్రీ.శ. 6వ శతాబ్దం నాటికే దక్షిణభారతదేశం, విదేశీయులతో వర్తక వ్యాపారాలు నిర్వహించునట్లు పేర్కొంది.

★ బౌద్ధమత సాహిత్యంలో ఆంధ్రుల నివాసం గురించి 'భీమసేన జాతకం' ఆంధ్రపదాన్ని ప్రస్తావించింది. 'సెరివణిజ జాతకం' తెలివాయిన నదిపైనున్న 'ఆంధ్రనగరి' అని పేర్కొన్నాయి.

★ కృష్ణానదిపై నున్న ధాన్యకటకమ్ 'ఆంధ్రనగరి' అని అత్యధిక చారిత్రకారులు భావిస్తున్నారు.
శాసనాలను అనుసరించి: ఆంధ్రదేశం గురించి, మొదటి శాసన ప్రమాణం, మహరాజు శివస్కంధ వర్మ, (పల్లవరాజు) క్రీ.శ॥ 300 నాటి 'మైదవోలు' తామ్ర శాసనం, ధాన్య కటకాన్ని, ఆంధ్రపదానికి రాజధానిగా పేర్కొంది. ఆంధ్రపదమ్ 'ఆంధ్రదేశానికి' మూలమని చెప్పాలి.

★ అశోకుని శాసనంలో జాతిపరంగా ఆంధ్రశబ్దం ప్రస్తావించబడింది.
కణ్వవంశస్థుడైన సుశర్మను వధించి శ్రీముఖుడు ఆంధ్రరాజ్య స్థాపన చేసినట్లు మత్స్య, వాయు పురాణాల ద్వారా తెలుస్తుంది.

★ పురాణాలు సాహిత్యం ఆంధ్రులు సబరులు, పురిందళులు, దక్షిణ భారతదేశ వాసులని పేర్కొంది.

★ పాళీ సాహిత్యంలో ఆంధ్రులను అంధకులు అని పేర్కొంది.

★ బౌద్ధ సాహిత్యంలో 'సుత్తనిపాతం' పై వ్యాఖ్యాన గ్రంథంలో అస్సక మూలక ఆంధ్ర జాన పదాలుగా పేర్కొంది. 'అస్సక జానపదం, నిజామాబాద్ జిల్లా (నేటి బోధన్) గా గుర్తించారు. అస్సక రాజధాని వేదన్యపురం (బోధన్).

★ నన్నయ, నన్నె చోడులు తెలుగును భాషాపరంగా వాడారు.

★ ఆంధ్రదేశం, 'త్రిలింగదేశం' అనేవి పర్యాయ పదాలుగా వాడుతున్నాం.

★ శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామం అనే త్రిలింగాలున్న దేశమే త్రిలింగ దేశం అయ్యిందని క్రీ.శ. 13వ శతాబ్దంలో ప్రతాపరుద్రుని ఆస్థానంలో ఉన్న విద్యానాధుడు తన 'ప్రతాపరుద్ర యశోభూషణం' అనే గ్రంథంలో వివరించాడు.

★ పదమూడవ శతాబ్దంలోని మహ్మదీయ చరిత్రకారులు ఈ దేశాన్ని 'త్రిలింగ్' (తిలింగ) అని వ్యవహరించారు.

★ త్రిలింగ శబ్ధం నుండే తెలుగు – తెనుగు పదాలు ఉత్పన్నవైనవని కొందరు పండితులు అభిప్రాయం.

★ హేమాద్రి రచించిన 'వృతిఖండం' లో కాకతీయ రుద్రుని 'త్రిలింగాధిపతి' గా వర్ణించడమేకాక, కాకతీయ గణపతికువార్తె రుద్రమాంబను 'ఆంధ్ర మహారాజ్ఞ' గా పేర్కొన్నారు.

★ పాల్కురిని సోమనాధుడు తన 'పండితారాధ్య చరిత్ర' లో ఈ దేశాన్ని 'నవలక్షతెలుంగు' అనగా నవలక్ష గ్రామములకు తెలుగుదేశం అని పేర్కొన్నాడు.
పై విధంగా ప్రాచీనకాలంలో ఆంధ్రదేశానికి ఆంధ్రపథం, ఆంధ్రావని, త్రిలింగదేశం, తిలింగ, తెలంగాణ అనే పేర్లు ఉండేవి.

**సమకాలిక రాజ్యాలు:** కలింగదేశపు వంశీయుడైన కళింగాధిపతి ఖరవేలుడు (హాతిగుంఫా శాసనం), మగదను ఏలిన సుంగులు, దక్కను ప్రాంతాన్ని ఏలిన శాతవాహనులు సమకాలిక రాజ్యాలు అని తమ శాసనాల్లో పేర్కొన్నాడు.

## ఆంధ్రజాతిపై భిన్నాభిప్రాయాలు:

ఆంధ్రుల జాతీయతపై భిన్నాభిప్రాయాలున్నాయి.
ఐతరేయ బ్రాహ్మణం: ఇది ఆంధ్రజాతిని ప్రస్తావిస్తూ, యజ్ఞ పసువుగా బృహ్మణ యువకుడిని (శునస్సేనుడు) విశ్వామిత్రుడు రక్షించాడు. శునస్సేపున్నీ ఆశ్రమంలో సోదరునిగా స్వీకరించమని విశ్వామిత్రుడు కోరాడు. అయితే ఆశ్రమవాసుల్లో కొందరు వ్యతిరేకించారు. విశ్వామిత్రుడు కోపించి, అవిధేయులైన వారిని ఆర్యదేశం నుంచి బహిష్కరించిన వారే ఆంధ్ర పుళింద, శబర, మూతిబా జాతులైనారు.

★ అవిధేయతవలన పతితులైన ఆర్యులు ఆంధ్రులని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

★ ప్రాకృతి వాఙ్మయం ఆంధ్రులను అంధకులని పేర్కొంది.

★ భాగవతాది పురాణాలు అంధకులే ఆంధ్రులని ఒక వాదం ఉంది.

★ ములక్, పహ్లవ వంటి తెగవారు దక్షిణాపదంలో కన్పిస్తున్నారు. పహ్లవులు స్థిరపడిన ప్రదేశంలో 'పల్లవబొగ్గి' నేటి పల్నాడు అయ్యింది.

★ అశోకుని శాసనాలు ఆంధ్రులను దక్షిణాద్యులుగా పేర్కొన్నాయి.

★ ఆంధ్రుల నివాసస్థలము ఆంధ్రపదంగా జాతక కథలలో ప్రవేశించింది.

★ కథాసరిస్సాగరంలోని గుణాద్యుని కథ శాతవాహనుల కాలంలో ప్రాకృత భాషలో రచించబడింది.

★ శాతవాహనుల మాతృభాష ప్రాకృతం, ఆంధ్రులు ప్రాకృతాన్ని ఆదరించారు.

★ దక్షిణాపథంలో ఆంధ్రులతో నాగులు, యుక్షులు, అశ్మక, వహిషాషికులు, వంటి తెగలతో సంబంధాలున్నాయి.

★ కృష్ణానది ముఖద్వారాన్ని ప్రాచీన సాహిత్యంలో 'నాగభూమి' గా పేర్కొన్నాయి. అమరావతి శిల్పాల్లో నాగులు కన్పిస్తారు

★ ఆంధ్రులకు సంబంధించిన అనేక గాథల్లో యుక్షుల ప్రస్తావన కన్పిస్తుంది. వీరందరూ ఆర్యతరులే !

★ అశ్మక మహిషికులు కూడా ఈ తెగలకు చెందినవారే. గుంటుపల్లి శాసనం కళింగాధిపతి ఖరవేలుని 'ముషికాధిపతి' అని పేర్కొంది.

★ పోర్చుగీస్‌వారు తెలుగుభాషకు పెట్టిన పేరు 'జెంటూ' అనగా 'దేశము' అని అర్థం.

★ ఆంధ్రభాషకు తెలుగు, తెనుగు, జెంటూ, ఆంధ్ర అనే పేర్లు ఉండేవి.

★ ఆంధ్రులు మాట్లాడే భాషకు ఆంధ్రము, తెలుగు, తెనుగు అనే పేర్లున్నాయి. ఆంధ్రులు వాడుతున్న తెలుగుభాషకే 'ఆంధ్రభాష' అని వ్యవహారం ఏర్పడింది.

## 3. శాతవాహనులకు పూర్వరాజులు

శాతవాహనులకు ముందుగా ఆంధ్రదేశాన్ని పాలించిన కొంతమంది రాజుల పేర్లు ప్రాచీన సాహిత్యంలో మనకు లభ్యమవుతునాయి.

★ ధర్మాశోకుడు: నాగజాతిరాజు అమరావతి స్తూప నిర్మాత అని భావిస్తారు (సింహళ గ్రంథం)

★ కుబేరుడు: యక్షజాతిరాజు – భట్టిప్రోలు ప్రాంతాన్ని పాలించాడు. (భట్టిప్రోలు శాసనం)

★ మొహర్: ఆంధ్ర కర్ణాటక్ ప్రాంతాలు పాలించి ఉండవచ్చని భావన (కన్నడ సాహిత్యం)

★ నిశంభుడు: ద్రావిడరాజు దివిసీమను పాలించాడు (బ్రహ్మాండ పురాణం – ఆంధ్ర కేశరిది)

★ దీపకర్ణి: శాతవాహనుని పెంపుడు తండ్రి. కథాసరిత్సాగరంలో వర్ణింపబడిన రాజు.

★ శ్రీ ఆంధ్రమహావిష్ణువు: దివిసీమలోని శ్రీకాకుళం రాజధానిగా పాలించిన రాజు, ఆంధ్రులకు మూలపురుషుడని భావిస్తారు.

## 4. శాతవాహనులు

శాతవాహనులు మొదట మౌర్యుల సామంతులుగా పరిపాలన కొనసాగించారు. మౌర్య సామ్రాజ్య పతనానంతరం భారతదేశ రాజకీయ, సాంస్కృతిక సమైక్యతలను సంరక్షించి, పెంపొందించడానికి ప్రయత్నించిన రాజవంశాల్లో, శాతవాహనులు అగ్రగణ్యుల. మౌర్యులు సార్వభౌమత్వానికి వారసులైన శుంగ, కణ్వారాజవంశాలను తుదిముట్టించి, శాతవాహనులు రాజ్యపాలన చేశారని పురాణ వాఙ్మయం పేర్కొంటుంది. వాయు, బ్రహ్మాండ, భవిష్య, మత్స్య పురాణ వాజ్యయం పేర్కొంటుంది. వాయు, బ్రహ్మాండ, భవిష్య, మత్స్య పురాణాలలో వీరిగురించి వివరించబడింది.

★ కృష్ణా, గోదావరి మధ్య ఆంధ్రప్రాంతాన్ని మొట్టమొదటి సారిగా ఏకంచేసిన మొదటి ఆంధ్రరాజులు శాతవాహనులు.

★ శాతవాహనుల జన్మస్థలానికి సంబంధించి విభిన్న సిద్ధాంతాలు ఉన్నాయి. వీటిలో ప్రధానమైనవి.

1. వి.యన్, సుక్తాంకర్: ఇతను కర్ణాటక వాదాన్ని బలపరిచారు. మూడవ పులోమావి యొక్క మ్యాకదోని శాసనము, పల్లవ రాజైన శివస్కందవర్మ వేసిన హిరహడగల్లి శాసనం ఆధారంగా వారు కర్ణాటకలోని బళ్ళారి వాసులుగా పేర్కొనెను. ఈ శాసనాలు కర్ణాటకలో లభించడం వలన వీరు కర్ణాటక్ ప్రాంత వాసులని ఇతని అభిప్రాయం.

★ ఈ సిద్ధాంతాన్ని వ్యతిరేకించినవారు – డా॥ కె.గోపాలచారి.

2. **వి.వి. మిరాసి:** ఇతను విదర్భవాదంను బలపరిచారు. గౌతమపుత్ర శాతకర్ణికి ఉన్న బెన్నకటకస్వామి అనే బిరుదు ఆధారంగా ఈ సిద్ధాతంను ప్రతిపాదించారు.కన్నాబెన్నా నది ఆధారంగా ఈయనకు ఈ బిరుదు వచ్చింది. ఈ నది వార్ధా జిల్లాలో కన్యాన్ నదిగా ప్రవహిస్తున్నందువలన వారు విదర్భవాసులని ఇతని అభిప్రాయం.

3. **పి.టి. శ్రీనివాస్ అయ్యంగార్:** ఇతను మహారాష్ట్ర వాదాన్ని బలపరిచారు. శాతవాహనుల శాసనాలు నాసిక్‌లలో లభ్యం కావడంవలన వారిది మహారాష్ట్ర నాసిక్ ప్రాంతం అని పేర్కొనెను.

4. డా॥ కె. గోపాలాచారి: ఈయన ఆంధ్రవాద సిద్ధాంతాన్ని తెలపారు. ఇది ప్రామాణికమైన సిద్ధాంతంగా చూపడానికి కొని ఆధారాలు తెల్పారు. శ్రీముఖునికి సంబంధించిన నాణెంలు కొండాపూర్, కోటిలింగాలు వద్ద లభించడం, మొగస్తనీస్ తన ఇండికా గ్రంథంలో ఆంధ్రులకు 30 దుర్గాలున్నాయని పేర్కోనడం మరియు హాలుని వివాహం లీలావతితో 'ద్రాక్షారామం' లో జరగడం వంటివిగా పేర్కొన్నారు.

★ శాతవాహనులు గూర్చి కొన్ని విదేశీరచనలు తెలియజేస్తున్నాయి. అవి

1. ప్లిని(రోమ్) – నేచురల్ హిస్టరీ అనే గ్రంధాన్ని లాటిన్ భాషలో రచించాడు. ఈ గ్రంథంలో "ఐరోపాలోని బంగారం అంతయూ భారతదేశానికి వెళ్ళిపోతుందని వాపోయాడు". ఈ గ్రంథం శాతవాహనుల కాలం నాటి వర్తక వాణిజ్యాల గురించి తెలుపుతుంది.
2. అజ్ఞాత గ్రీకు నావికుడు– పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్‌సి అను దానిని గ్రీకు భాషలో క్రి.పూ॥ 60 లో రచించినట్లు తెలుస్తుంది. ఈ గ్రంథం కూడా శాతవాహనుల కాలం నాటి వర్తక వాణిజ్యాల గురించి తెలియజేస్తుంది.
3. టాలెమీ (ఈజిప్ట్) – 'గైడ్ టూ జియోగ్రఫీ' అనే గ్రంథంలో శాతవాహనుల పాలన గూర్చి తెలిపాడు.
4. హుయాన్‌త్సాంగ్ – సియుకి (బుద్దిస్ట్ రికార్డ్స్) గ్రంథంలో శాతవాహనుల గూర్చి వివరాలను అందించెను. హుయాన్‌త్సాంగ్ చైనా దేశానికి చెందినవాడు. 7వ శతాబ్దానికి చెందినవాడు. ఈయన భారతదేశము మొత్తము సందర్శించాడు.
5. మొగస్తనీస్ – ఇండికా గ్రంథాన్ని రచించారు. మొగస్తనీస్ భారతదేశాన్ని సందర్శించిన తొలి విదేశీయాత్రికుడు. గ్రీకు దేశానికి చెందిన ఇతడు మౌర్యుల కాలంలో రాయబారిగా వచ్చి, పాటలీపుత్రనగర వర్ణన గూర్చి, శాతవాహనుల రాజకీయ వ్యవస్థ గూర్చి వివరాలు అందించెను.

★ శాతవాహనుల గూర్చి నాణెములు, పురాణాలు, శాసనాలు, సాహిత్యం ద్వారా ఆధారాలు తెలియజేస్తున్నవి.

**నాణెములు:** శాతవాహనుల నాణెములు సీసము, పోటీన్ అనే మిశ్రమ లోహంతోను, వెండితోను చేయబడినవి.

ఎ) పోటిన్ నాణెం రాగి + తగరం + సీసం
బి) కర్షాపణం రాగి, వెండి లోహాలతో ముద్రించబడినవి
సి) సువర్ణ నాణెలు
డి) రోమన్ నాణెలు (బంగారం, వెండి నాణెలు)

★ మొదటి శాతకర్ణి మొదటగా వెండినాణెలు ముద్రించాడు.

★ ఉజ్జయిని పట్టణం గుర్తుగల నాణేలు వేయించినవారు మొదటి శాతకర్ణి, గౌతమీపుత్రశాతకర్ణి.

★ గౌతమీపుత్ర శాతకర్ణి శకరాజైన నహపానుని వెండి నాణాలను తన చిహ్నంతో (ప్రతిమ) తిరిగి పున:ముద్రించాడు.

★ ఓడతెరచాపల గుర్తులు గల నాణెలు వేయించినది యజ్ఞశ్రీ శాతకర్ణి.

**శాతవాహనుల నాణెంలు బయటపడిన ప్రాంతాలు:**

★ శాలిహుండం (శ్రీకాకుళం)

★ అత్తిరాల (కడప) రోమన్ బంగారు నాణెంలు లభ్యమయ్యాయి.

★ వినుకొండ, (గుంటూరు జిల్లా) – రోమన్ బంగారు నాణెంలు బయటపడ్డాయి.

★ కొండాపూర్ (మెదక్)

★ నాగార్జునకొండ (గుంటూరు జిల్లా)

★ శాతవాహనుల నాణెములపై ముద్రించబడిన చిత్రాలు – ఎద్దు (వృషభం), ఏనుగు, గుర్రం, సింహం, స్వస్తిక్ గుర్తు, ఉజ్జయినీ తోరణం.

★ స్థానిక రాజులు పేర్లతో వెలుగులోకి వచ్చిన తొలినాణెంలు – గోభద్ర, సమగోప (ఇవి కరీంనగర్‌లో వెలుగులోకి వచ్చాయి)

**నాణేములపై గల భాష:**

★ నాణేములపై 'ప్రాకృతం' దేశిభాషను ఉపయోగించారు.

★ 'బైలింగ్వల్' పద్ధతిలో నాణేలపై రెండు భాషలు ముద్రించారు.

**పురాణాలు:** పురాణాలు ఆంధ్రులను ఆంధ్రబృత్యులు, ఆంధ్రజాతీయులుగా పేర్కొన్నాయి.

★ మత్స్యపురాణం శాతవాహనుల కాలాన్ని గురించి వివరిస్తుంది. యజ్ఞశ్రీ శాతకర్ణి కాలంలో సంకలనం చేయబడింది.

★ శాతవాహనుల వంశానికి సంబంధించిన కథ విష్ణుపురాణంలో ఉంది.

★ ఆంధ్రులను గురించి మొదటి పేర్కొన్న ఇతిహాసం రామాయణం.

**శాసనాలు (ఎపిగ్రఫీ):**

★ దేవీనాగానిక– నానాఘట్ శిలాశాసనం ప్రాకృతభాషలో వెయ్యబడినది.

★ గౌతమీబాలశ్రీ నాసిక్ శాసనం గౌతమీపుత్ర శాతకర్ణి విజయాలను గురించి తెలుపుతుంది.

★ కళింగరాజు ఖారవేలుడు – హాతిగుంఫా శాలాశాసనం.

★ శక రుద్రదమనుడు – గిర్నార్/ జూనాఘడ్ శాసనం. ఇది భారత్‌లో మొదటి సాంస్కృతిక శిలా శాసనం.

★ అశోకుడు 13వ శిలాశాసనం, మౌర్యులకు ఆంధ్రులు సావంతులుగా ఉన్న విషయాలను తెలుపుతుంది.

★ ఎర్రగుడి, రాజులమందగిరి శిలాశాసనాలు (కర్నూలు జిల్లా)

**గుహలు:**

★ కన్హరిలో శ్రీముఖుడు, నాగానిక్, మొదటి శాతకర్ణి విగ్రహాలు లభ్యమయ్యాయి.

★ అమరావతిలో గౌతమీపుత్ర శాతకర్ణి విగ్రహం లభ్యమైంది.

**శాతవాహనకాలమునాటి ప్రముఖ గ్రంథాలు:**

ఈ కాలం నాటి గ్రంథాలు ప్రాకృత, సంస్కృతి భాషలలో కలవు

1. హాలుడు గాథాసప్తశతి (భాష – ప్రాకృతం)
2. వాత్స్యాయనుడు కామసూత్రాలు, న్యాయభాష్యం (700 శృంగార పదాలతో సంకలనం చేశాడు)
3. సోమదేవ సూరి కథాసరిత్సాగరం సంస్కృతంలో రచించాడు.
4. గుణాఢ్యుడు బృహత్ కథా పైశాచిక భాషలో కలదు.
5. హరిసేనుడు బృహత్ కథాకోశము
6. క్షేమేంద్రుడు బృహత్ కథామంజరి (సంస్కృతం)
7. కుతుహలుడు లీలావతి పరిణయం (ప్రాకృతం)
8. వరహమిహిరుడు బృహత్ కథాజాతక, బృహత్ సంహిత (సంస్కృతం)
9. ధనపాలుడు తిలకమంజరి
10. శర్వవర్మ కాతంత్ర వ్యాకరణం (సాంస్కృతిక వ్యాకరణం)

**శాతవాహనుల పాలనాకాలం:**

★ వాయుపురాణం ప్రకారం 16 మంది రాజులు, 250 సం॥లు

★ మత్స్యపురాణం ప్రకారం 30 మంది రాజులు, 456 సం॥లు పరిపాలించినట్లు తెలుస్తుంది.

★ ప్రమాణికంగా మత్స్యపురాణాన్ని పరిగణలోకి తీసుకొని శాతవాహనుల కాలాన్ని క్రీ.పూ॥ 271 నుండి క్రీ.శ. 174 కుకుదించారు. మత్స్యపురాణం ఆధారంగానే శాతవాహన రాజకీయ చరిత్రను మనం అనుసరిస్తున్నాము. మత్స్యపురాణం ప్రకారం శాతవాహన రాజులు – 30 మంది. శాతవాహనులను తొలిశాతవానులు (1–23) మరియు మలి శాతవాహనులుగా (24–30) విభజించారు.

**వంశస్థాపకుడు (మూల పురుషుడు):**

★ శాసనాలు, నాణెలు, సోమదేవుని కథాసరిత్సాగరం ప్రకారం వీరి మూలపురుషుడగా శాతవాహనుడును పేర్కోంటుంది. అయితే పురాణాలు ప్రకారం వీరి మూలపురుషుడు – శ్రీముఖుడు.

**శాతవాహనుల రాజధాని:**

1. ధాన్యకటకం – ధరణికోట (గుంటూరుజిల్లా)
2. ప్రతిష్టాణపురం – (మహారాష్ట్ర – ఔరంగబాద్ జిల్లా)

**రాజకీయ చరిత్ర:**

1. శ్రీముఖుడు: ఇతను శాతవాహన రాజ్యస్థాపకుడు.

★ శ్రీముఖుడు తండ్రి శాతవాహనుడు/ శాలివాహనుడు.

★ ఇతను 'ప్రతీష్టానాపురమును' రాజధానిగా పరిపాలించాడు.

**ఆధారాలు:** ఇతను కోడలు దేవి నాగానిక వేసిన 'నానాఘట్' శాసనం (ప్రాకృతం).

★ శ్రీముఖుడు నాణెలు కొండాపూర్ (మెదక్), కోటిలింగాల (కరీంనగర్) లలో బయటపడినాయి.

★ ఇతడు మొదట జైనమతాన్ని స్వీకరించి, ఆ తరువాత వైదిక మతాన్ని అనుసరించాడు.

★ ఇతని జైనమత గురువు – కాలకసూరి

★ శ్రీముఖుడి మరణానంతరం ఇతని కుమారుడు మొదటి శాతకర్ణి చిన్నవాడు కావడంవలన ఇతని సోదరుడు కన్హ లేదా కృష్ణ రాజ్యానికి వచ్చాడు.

## కన్హ/ కృష్ణ:

★ శాతవాన 2వ రాజు. ఈయన కాలంలో శాతవాహనులు మహారాష్ట్రలోనికి చొచ్చుకుపోయారు.

★ ఇతడు నాసిక్ వరకు రాజ్యాన్ని విస్తరించి బౌద్ధబిక్షువులకు రెండు విహారాలను నిర్మించి ఇచ్చాడు. అవి

ఎ) నాసిక్ బి) కన్హేరి.

**భాగవత మతస్థాపకుడు** – శ్రీకృష్ణుడు (వాసుదేవుడు)

★ ఇతని కాలంలో ఆంధ్రలోనికి భాగవతమతం ఉత్తరభారత్ దేశం నుండి ప్రవేశించింది. (భారత్‌లో మొదటిగా పుష్యమిత్ర శుంగుని కాలంలో వెలుగులోకి వచ్చింది).

★ మొదటిశాతకర్ణి: ఇతడు శ్రీముఖుడి కుమారుడు.

★ ఈయన స్వతంత్రరాజ్యాన్ని ప్రకటంచుకున్నాడు. (మౌర్యులకు సామాంతలుగా కొనసాగి)

★ మొదటిసారిగా తన పేరుకు 'శాతవాహన' అనే వంశనామాన్ని జోడించిన తొలి శాతవాహన రాజు మొదటి శాతకర్ణి. ఇతను తొలి శాతవాహనుల్లో గొప్పవాడు.

★ ఇతను మహారధి వర్ధనుడైన తృణకైరో కుమార్తె దేవి నాగానిక్‌ను వివాహం చేసుకున్నాడు. ఇతడు వైవాహిక సంబంధాల ద్వారా రాజ్యాన్ని విస్తరించడానికి ప్రయత్నించాడు.

★ దేవి నాగానిక్ నానాఘట్ శాసనంను (ప్రాకృతం) వెయ్యించినది.

★ మొదటి శాతకర్ణి తన రాజ్య విస్తరణలో భాగంగా పశ్చిమదిశవైపు దండెత్తి అశ్మక, అకల, అవంతి, మూలక్ (ఔరంగబాద్), మాళ్వాప్రాంతాలను జయించాడు.

★ మొదటి శాతకర్ణి పుష్యమిత్రశుంగన్ని ఓడించి అందుకు గుర్తుగా ఉజ్జయిని పట్టణ తోరణ గుర్తుగల నాణెములను వేయించాడు.

★ మొదటిశాతకర్ణి యవన రాజైన డెమిట్రియస్‌ను కూడా ఓడించి పంపాడు.

★ తన విజయాలకు గుర్తుగా అశ్వమేథయాగాలు (2), రాజసూయయాగం (1), అగ్నిదేవయాగం (1), దశరాత్రయాగం (3) వంటివి చేశాడు.

★ మొదటి శాతకర్ణి 36000 కర్షాపణలు, 44000 గోవులు, 14 గ్రామాలు, పన్నులులేని భుములను బ్రాహ్మణులకు దానం ఇచ్చినాడు.

## సమకాలిక భారతదేశపు రాజులు:

★ మగధ(ఉత్తర భారతదేశం) – పుష్యమిత్ర శుంగుడు

★ కళింగ (ఒరిస్సా) – ఖారవేలుడు

★ ఇండోగ్రీకు రాజు – మీనాండర్, డెమిట్రియస్.

★ బిరుదులు: ఏకవీర, దక్షిణాపథపతి, శూర, అస్మకాదీశ మరియు అప్రతిహతిచక్ర.

★ కళింగఖారవేలుడు మొదటి శాతకర్ణి పై దండెత్తి ఓడించినట్లుగా ఖారవేలుడు హాతీగుంపా శాసనం, గుంటపల్లి శాసనాలల్లో పేర్కోన్నాడు.

★ వేదసిరి: మొదటి శాతకర్ణి కుమారుడు వేదసిరి. ఇతనుకు పూర్ణోతుంగుడు అని పేరుకలదు. ఈ పేరు వైదిక్ మతాన్ని ఆదరిస్తున్నట్లు సూచిస్తుంది. నానాఘట్ శాసనంలో శ్రీముఖుని, కన్హాని ప్రతిమలను వెయ్యించాడు. ఇతని పాలనాకాలంలో ఖారవేలుడు భట్టిప్రోలు పై దాడిచేశాడు. ఇతడి తరావ్రత పాలనలోకి వచ్చినది స్కంధస్థంబి, ఇతని తరువాత రెండవ శాతకర్ణి.

★ రెండవ శాతకర్ణి: ఇతను ఎక్కువ సంగలు పాలించిన రాజు (56)

★ ఇతను సాంచీస్థూపనంకు దక్షిణం ద్వారా ప్రాకారం నిర్మించి, శాసనాన్ని వేయించాడు.

★ ఇతని పాలనా కాలంలోనే శక, శాతవాహన ఘర్షణలు ప్రారంభమయ్యాయి.

★ రెండవ శాతకర్ణి కాలంలో గతంలో శాతవాహనులు కోల్పోయిన ప్రాంతాలను తిరిగి వశపరుచుకున్నాడు.

★ ఇతని నాణెంలు మాల్వా, మహారాష్ట్ర, తెలంగాణ తదితర ప్రాంతాలలో లభించాయి.

★ మాళ్వాలో లభించిన ఇతని నాణెంల మీద "రానోసిరి సతకనిక" అనే వ్యాఖ్య ఉంది.

★ ఇతని బిరుదు: రాజన్య శ్రీ శాతకర్ణి.

★ ఇతని ఆస్థాన కళాకారుడు: వశిష్టపుత్ర ఆనందుడు.

★ కుంతల శాతకర్ణి: ఇతను 13వ రాజు.

★ ఇతని కాలంలో వీళ్ళ అధికార భాష ప్రాకృతం బదులుగా సంస్కృతం అయింది.

★ వాత్సాయనుడి కామసూత్ర (సంస్కృతం) గ్రంథంలో ఈయన ప్రస్తావన కలదు.

★ కామసూత్రాలు శాతవాహనుల కాలంనాటి సాంఘిక జీవన విధానం గురించి వివరిస్తుంది.

★ కుంతల శాతకర్ణి భార్య మలయవతి.

★ ఇతని ఆస్థానకవులు:

1. **శర్వవర్మ:** ఈయన కాతంత్ర వ్యాకరణం అనే సంస్కృత వ్యాకరణ గ్రంథాన్ని రాశాడు.
2. **గుణాఢ్యుడు:** ఇతను రచన అయిన బృహత్‌కథను పైశాచిక భాషలో వ్రాసారు. బృహత్ కథలోని నాయకుడు – కుచేరుడు.

★ బృహత్ కథ ఆధారంగా రచింపబడ్డ గ్రంథాలు:

★ కథాసరిత్సాగరం – సోమదేవసూరి

★ బృహత్‌మంజరి – క్షమేంద్రుడు

★ బృహత్‌సంహిత – వరాహమిహిరుడు

★ బృహత్ కథ ఆధారంగా విష్ణువర్మ పంచతంత్రాన్ని సంస్కృతంలో రచించాడు.

- మొదటి పులోమావి: ఇతడు మగధ పాలకుడైన సుశర్మను (కణ్వవంశం) ఓడించి మగధను జయించినట్లు మత్స్యపురాణం పేర్కొంది. వాయు పురాణం 10 సంవత్సరాల రాజ్యాన్ని (మగధను) పాలించినట్లు తెల్పుతుంది. ఇతను శాతవాహన రాజ్యాన్ని కుహ సామ్రాజ్యంగా మార్చి ఆంధ్రులకు యావత్ భారత కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెట్టాడు.

**హాలుడు:** ఈయన శాతవాహనుల్లో 17వ వాడు.

- ఇతను స్వయంగా కవి. ఇతడు గాథాసప్తశతి అను గ్రంథాన్ని ప్రాకృతం భాషలో వ్రాసారు.
- ఇతనికి కవివత్సలుడు అనే బిరుదుకలదు.
- బాణుడు తన హర్షచరిత్రలో గాథాసప్తశతని పేర్కోనడం ద్వారా దీనిని హాలుడు రాసినట్లుగా తెలుస్తుంది.
- హాలుడు ప్రేమించి వివాహం చేసుకున్నది లీలావతి. వీరి ప్రణయ వృత్తాంతంను గురించి లీలావతి పరిణయం అనే పేరుతో గ్రంథాన్ని రాసిన వారు కుతూహలుడు.
- వీరి వివాహం ద్రాక్షరామంలో జరిగింది.
- ఇతని పాలనాకాలంలో ప్రాకృతంకు గొప్ప ఆదరణ లభించింది.

## గౌతమీపుత్ర శాతకర్ణి (క్రీ.శ. 62-86):

- శాతవాహనుల్లో 23వ రాజు.
- శాతవాహనుల్లో అతిగొప్పవాడు గౌతమీపుత్రశాతకర్ణి.
- ఇతను రాజధానిని అమరావతి నుండి ప్రతిష్టానపురంనకు మార్చాడు.
- శాతవాహనుల్లో మొదటిసారిగా తన తల్లిపేరును (గౌతమీబాలశ్రీ) తన పేరుకుముందు ఉపయోగించెను.
- గౌతమీబాలశ్రీ తనకుమారుడి విజయాల గూర్చి రెండవ పులోమావి పాలనాకాలంలో వేసిన "నాసిక్ శిలాశాసనం" లో తమ పుత్రుడు గొప్పతనాన్ని వివరించినది.
- ఇతను జోగల్ తంబి యుద్ధంలో గొప్ప శక రాజైన నహపానుడిని ఓడించాడు. దీని ద్వారా "క్షవరాట వంశ నిరవశేష కార" అనే బిరుదును పొందాడు. నహపానుడి నాణెంలపై తమ చిహ్నాలను తిరిగి ముద్రించాడు.
- ఇతను వైదికసాంప్రదాయాలను పాటిస్తూ బౌద్ధమతాన్ని కూడా ఆదరించాడు.
- బౌద్ధబిక్షువులకు భూమిని దానం చేశారు.
- ఇతడు రాజ్యంలో బ్రహ్మణాధికృతను ప్రవేశపెట్టి చాతుర్వర్ణ వ్యవస్థను బలోపేతం చేశాడు. కావున ఏకబ్రాహ్మణ అనే బిరుదును సంపాదించారు.
- శాతవాహనుల రాజులలో తన పేరుమీద మొదట శాసనాలు వేయించిన రాజు ఇతడే.

### ఇతని బిరుదులు:

- ద్విజకుల వర్తన,
- క్షత్రియ దర్పమానమర్ధన,
- ఏకధనర్ధనుడు,
- బెణకటకస్వామి,
- ఆగమనిలయ,
- త్రిసముద్రతోయ పితావాహన (మూడు సముద్రముల నీటిని తాగినాడు),
- దక్షిణ సముద్రాధేశ్వర
- ఇతడు శకులను, పల్లవులను, యవనులను ఓడించాడు.
- అస్మక్, మూలక్, అనూప, విదర్భ, సౌరాష్ట్ర వంటి రాజ్యాలను జయించి, రాజ్యవిస్తరణ గావించాడు.

## వాశిష్టీపుత్ర పులోమావి (రెండవ పులోమావి):

- గౌతమీపుత్ర శాతకర్ణి తర్వాత అతని కుమారుడు పులోమావి రాజ్యానికి వచ్చాడు.
- ఇతనికాలంలో శకులలో గొప్పవాడైన 'రుద్రదాముడు' శాతవాహన రాజ్యంపై దాడిచేశాడు.
- రుద్రదాముడు జునాఘడ్ శాసనం రెండవ పులోమావిని ఓడించినట్లు తెలియజేస్తుంది.
- రెండవ పులోమావి తన రాజధానిని ప్రతిష్టానపురం నుండి అమరావతికి మార్చడం జరిగింది.
- ఈయన కాలంలో అమరావతి స్థూపం నిర్మించబడింది.
- ఇతని శాసనాలు నాసిక్‌లో, కార్లేలో, అమరావతి, ధరణికోటలో లభ్యమయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇతని నాణెలు విస్తారంగా లభ్యమయ్యాయి.
- బిరుదులు: నవనగరస్వామి, దక్షిణాపథేశ్వరుడు.

## శివశ్రీశాతకర్ణి/వశిష్టపుత్ర శాతకర్ణి:

- శక రుద్రదమనుడు ఇతన్ని ఓడించి తన కుమార్తె రుద్రదమనికను ఇచ్చి వివాహం చేశాడు.
- సాంస్కృతంలో మొదటిశాసనం అయిన జూనాగడ్/ గిర్నార్ ను క్రీ.శ.150 లో రుద్రదమరుడు వేయించాడు.
- ఇతను ద్విభాషా (ప్రాకృతం, తమిళం) నాణెంలు ముద్రించాడు.
- శివశ్రీ శాతకర్ణిను రుద్రదమనుడు తన గిల్నార్ శాసనంలో దక్షిణాపధపతిగా పేర్కొన్నాడు.

**యజ్ఞశ్రీ శాతకర్ణి:** ఇతను మలి శాతవాహనులలో గొప్పవాడు.

- ఇతని కాలంలో ఓడగుర్తులుగల నాణెలు ముద్రించారు.
- ఇతని కాలంలో రోమ్‌దేశంతో వ్యాపారం పెద్దఎత్తున జరిగేది.
- బౌద్ధమతాచార్యుడు ఆచార్య నాగార్జునుడు ఇతనికి సమకాలికుడు.
- ఆచార్య నాగార్జునుడికి యజ్ఞశ్రీ శాతకర్ణి శ్రీ ప్రాకృతంలో మహాచైత్య విహారం లేదా పారావత విహారంను నాగార్జునకొండలో నిర్మించాడు. ఈ విహారాలలో 1500 గదులు ఉండేవి అని 'పాహియాన్' పేర్కొన్నాడు.
- ఇతనికి త్రిసముద్రాధిపతి బిరుదుకలదు.

**విజయశ్రీ:** ఇతను పేరుమీదగానే శ్రీ పర్వతమునకు విజయపురి అని పేరు వచ్చింది.

**చండశ్రీ:** ఇతని నాణెలు కృష్ణా, గోదావరి జిల్లాలో దొరికాయి.

**మూడవ పులోమావి:** శాతవాహనుల్లో చివరివాడు (30వ రోజు)

★ 3వ పులోమావి బళ్ళారిలో మ్యాకథోన శాసనాన్ని వేయించాడు.

★ ఇక్ష్వాకరాజైన శ్రీశాంతమూలుడు 3వ పులోమావిని ఓడించి రాజ్యం నుండి పారదోలినాడు.

**శాతవాహనుల పరిపాలనా విధానాలు:**

★ శాతవాహనులు మౌర్యుల పరిపాలనా విధానాన్ని అనుసరించారు. శాతవాహనుల పరిపాలన గూర్చి నాసిక్ శాసనంలో పేర్కొనబడినది. అదే విధంగా కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో, వాత్స్యాయనుడి కామసూత్రంలో, మను ధర్మశాస్త్రంలో వీరి పాలన గురించి వివరించబడింది.

★ దక్షిణ పథంలో మొదటిసారిగా మహారాజు, రాజాధిరాజు అనే బిరుదులను ధరించినవారు శాతవాహనులు.

★ రాజుకు పాలనలో సాయం చేయడానికి 4 మంత్రులు ఉండేవారు వీరినే అమాత్యులు అంటారు.

★ విశ్వా అమాత్య రాజు అంతరంగిక సలహాదారుడు (ప్రధాని)

★ రాజా అమాత్య రాజు ఆదేశాలను అమలుపరిచేవాడు

★ మహాఅమాత్య ఆర్థికమంత్రి

★ మహాతలవర ప్రధానసేనాధిపతి.

★ రాజ్యంలో రాజుతర్వాత అత్యంత ఉన్నతాధికారి: మహాభోజుడు.

★ మహాభోజుల శాసనాలలో వారి యొక్క చక్రవర్తుల పేర్లు ఉండవు. కావున వీరికి స్వతంత్ర హోదా కలదు. అని చరిత్రకారుల అభిప్రాయం.

★ మహారధులు: మహారధి అనే పదవి వంశపారపర్యంగా వస్తుంది. రాజ్యంలో పన్నులు వసూలు చేయడం వీరియొక్క విధి.

★ శాతవాహనుల రాజ్యాన్ని ఆహారాలుగా, ఆహారాన్ని విషయాలుగా, విషయాలను గ్రామాలుగా విభజించారు. సామంత రాజ్యాలు పోను మిగిలిన సామ్రాజ్యాన్ని ఆహారాలుగా విభజించాలి. నాసిక్ శాసనం ప్రకారం అప్పటి ఆహారాలలో ప్రసిద్ధి చెందిన ఆహారం గోవర్ధన ఆహారం.

★ గ్రామపరిపాలన: గ్రామపాలన గూర్చి మ్యాకథోన శాసనం వివరిస్తుంది. గ్రామపాలనకు గ్రామసభలు ఉండేవి. శాతవాహన కాలములో గ్రామాధికారిని "గుల్మిక" అని వ్యవహరించేవారు (మౌర్యుల కాలంలో గ్రామాణి అని పిలిచేవారు).

★ శాతవాహనుల కాలంలో నిగమసభలు పట్టణ పరిపాలనగార్చి తెలియజేస్తుంది. నిగమసభలు గూర్చి భట్టిప్రోలు శాసనం మరియు మొగస్తనీస్ ఇండికా గ్రంథంలో పేర్కొనబడినది.

**ఇతర అధికారాలు:**

★ బండారికుడు :కోశాధికారి (శిస్తును వస్తురూపంలో వసూల ు చేసేవాడు)

★ హిరణికుడు : కోశాధికారి (శిస్తును ద్రవ్యరూపంలో వసూల ు చేసేవాడు.

★ మహాధార్మిక : విద్య మతపరమైన వివాదాలు పరిష్కరించేవాడు.

★ మహాఆర్యక : న్యాయపరవివాదాలను పరిష్కరించేవాడు.

★ లేఖకుడు : రాజ పత్రాలను, శాసనాలను తయారుచేసే రాజు అంతరంగిక కార్యదర్శి

★ ప్రతిహారుడు : కోటరక్షకుడు

★ స్కందగారము : తాత్కాలిక సైనిక శిబిరం

★ కటకం : శాశ్వత సైన్యాగారము (నేటి కంటోన్మెంట్)

★ రాజ్యభాషకుడు : భూమిని కొలిచి శిస్తు వసూలు చేసేవాడ.

**సాంఘిక పరిస్థితులు:**

★ పితృస్వామిక వ్యవస్థ, ఉమ్మడి కుటుంబ విధానము కలదు.

★ చాతుర్వర్ణ వ్యవస్థ అమలులోఉంది.

★ సమాజం బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు మరియు శూద్రులు అను నాలుగు వర్ణాలుగా విభజించబడినది.

★ వృత్తులు ఆధారంగా కులాలు ఏర్పడ్డాయి. మొట్టమొదటిసారిగా శాతవాహనుల కాలంలోనే కులవ్యవస్థ రూపుదిద్దుకుంది.

★ వృత్తి పనివారిని కౌటిల్యుడు శూద్రులుగా పేర్కొన్నాడు.

★ శాతవాహనులు వైదిక ధర్మానికి ప్రతీకలైన బ్రాహ్మణులను గౌరవించారు. బ్రాహ్మణులకు పన్నులు లేని గ్రామాలను దానం చేశాడు.

**కుటుంబ వ్యవస్థ:**

★ శాతవాహనుల కాలంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అమలులో ఉండేది.

★ గాథాసప్తశతి వలన ఆనాటి సమాజం పితృస్వామ్యం, ఉమ్మడి కుటుంబ వ్యవస్థపై నిల్చి ఉన్నట్లు తెలుస్తోంది.

★ పితృస్వామ్య కుటుంబ వ్యవస్థ అమలులో ఉండేది.

**వివాహ వ్యవస్థ:**

★ శాతవాహనుల కాలంలో వివాహవ్యవస్థకు పవిత్రస్థానం ఉండేది.

★ ఉన్నత వర్ణాలలో బహుభార్యత్వం ఉండేది.

★ అగ్రవర్ణ అబ్బాయికి అల్పవర్ణ అమ్మాయికి జరిగే వివాహాన్ని అనులోమ వివాహం అంటారు.

★ అల్పవర్ణ అబ్బాయికి అగ్రవర్ణ అమ్మాయికి జరిగే వివాహాన్ని విలోమ వివాహం అంటారు.

★ అనులోమ వివాహం ద్వారా పుట్టిన సంతానం ఉగ్రసంతానం.

★ వితంతువులు బ్రహ్మచర్యం పాటించేవారు.

**స్త్రీల స్థానం:**

★ స్త్రీలు ఉత్సవాలు, పండుగలు, సభలు సమావేశాల్లో పురుషులతో సమానంగా పాల్గొనేవారు.

★ స్త్రీలు బౌద్ధవిహారాలకు, చైత్యాలకు, ఆరామాల నిర్మాణాలకు విరివిరిగా దానధర్మాలు చేసేవారు.

- ఉదా: గౌతమీ బాలశ్రీ భాద్రయాన కొండపై నిర్మించే బౌద్ధ విహార నిర్మాణానికి విరాళాలు ఇచ్చింది.
- సతీసహగమనంలో పాల్గొంటున్న స్త్రీ విగ్రహం లభ్యమైన ప్రాంతం – నాగార్జునకొండ.
- శాతవాహనుల కాలంలో బానిసవ్యవస్థ ఉందని, వారి యొక్క జీవన పరిస్థితుల గురించి తెలియజేసే గ్రంథం వాత్స్యాయని కామసూత్రాలు.
- ఆర్థిక పరిస్థితులు: వీరి ప్రధానవృత్తి వ్యవసాయం.
- ప్రభుత్వ ప్రధాన ఆదాయ మార్గం భూమిశిస్తు. దీనినే ధ్యేయమేయ లేదా రాజభాగ అంటారు.
- భూమి శిస్తు సాధారణంగా 1/6 వ వంతు ఉండేది.
- భూమిని సర్వేచేసి శిస్తును నిర్ణయం చేయు అధికారిని 'రజు వాహక' అని పిలుస్తారు.
- ఈ కాలంలో పండించిన పంటలు గూర్చి గాథాసప్తశతిలో వివరించబడింది. వరి, చెరుకు, జోన్న, నువ్వులు, కంది, సబ్బరి.
- వ్యవసాయ పనులకు ఎద్దులను, గాడిదలను ఉపయోగించే వారు.
- రాజు ఆధీనంలో ఉండే భూమిని రాజకకేటం అంటారు.
- వీరికాలంలో అమలులోవున్న శిస్తులు
  1. బలి (రాజుకు చెల్లించేశిస్తు)
  2. భాగ (వ్యవసాయ ఉత్పత్తులపై చెల్లించే శిస్తు)
- ఒదయంత్రికలు (ఆధునిక వ్యవసాయ పనిముట్లు) రూపొందించిరి.
- ఉదగ యంత్రం – భూమిని దున్నేయంత్రం
- ఘటి యంత్రం – నీటిని పైకి లాగడానికి ఉపయోగించే యంత్రం
- గరిక యంత్రం – ముడిపత్తినుండి విత్తనాలను వేరుచేయు యంత్రం

## శ్రేణి విధానం – వృత్తి సంఘాలు:

- ఒక్కొక్క వృత్తిని చేసేవారు ఒక్కొక్క శ్రేణిగా ఏర్పడ్డారు.
- ఈ కాలంలో అమలులో ఉన్న శ్రేణులు – 18

**ఉదా**:హాలికులు వ్యవసాయదారులు

- కోలికలు నేతపనివారు
- మూలకారులు పూలవ్యాపారులు
- వదికులు వడ్రంగులు
- సేఢి వ్యాపారులు
- సార్థవాహులు విదేశీవర్తకం కొనసాగించేవారు.
- కులారి కుమ్మరివారు
- కమార కమ్మరివారు (ఇనుప పనిముట్లు చేసేవారు )
- సువనక స్వర్ణకారులు (బంగారు పనిచేసేవారు )
- శిలవధిక శిల్పులు /రాతిపనిచేసేవారు
- తిలపిష్టకులు నూనె గానుగలు ఆడించువారు
- గోలక పశు పాలకుడు
- కసకార కంచుపనివారు
- వస్సాకర వెదురు పనివారు
- గధికులు సుగంధ ద్రవ్యాలు తయారుచేసేవారు

- ఈ కాలం నాటి శ్రేణి వ్యవస్థను గూర్చి తెలుసుకోవడానికి ప్రధాన ఆధార శాసనం శక వృషభదత్తుని నాసిక్ శిలా శాసనం.
- ఈ శాసనం ప్రకారం గోవర్ధనాహారంలోని కోలిక శ్రేణి వారి నుండి వృషబదత్తుడు 100 కర్షపణాలను నెలకు ఒక కర్షాపనం చొప్పున 12% వడ్డీతో పాటు 2000 ల కర్షాపణాలను అప్పుగా తీసుకొని వడ్డీతో పాటు మొత్తాన్ని చెల్లించగా దానిని కొలికశ్రేష్టివారు నాగుకా విహారంలోని 20 మంది బిక్షువులకు ఒక్కొక్కరికి సంవత్సరమునకు 12 కర్షాపణులను (వెండి నాణెలు) ఇచ్చినట్లుగా తెలుస్తుంది.
- అంతర్జాతీయ వ్యాపారం: శాతవాహనుల కాలంలో ఓడరేవులు ద్వారా అంతర్జాతీయ వ్యాపారం జరిగినది అనేది పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ అనే గ్రంథం తెలుపుతుంది.
- ఓడరేవులు: బరిగజ(బారుకచ్చా) – గుజరాత్
  సోపారా – మహారాష్ట్ర
  కళ్యాణి – కర్ణాటక
- తూర్పు ఓడరేవులు
  మైసోలియా – మచిలీపట్నం – కృష్ణాజిల్లా
  కంటకశిల – ఘంటశాల (క్రిష్ణజిల్లా)
  కోరంగి – తూర్పు గోదావరి
  ఆరికమేడు – పాండిచ్చేరి
- బారుకచ్చా ఓడరేవు మొదట్లో నహపాణుని అధీనంలో ఉండేది. గౌతమీపుత్ర శాతకర్ణి నహపాణున్ని ఓడించిన అనంతరం బారుకచ్చా శాతవాహనుల అధీనంలోకి వచ్చి ప్రధాన ఓడరేవు అయింది. దీనికంటే ముందు శాతవాహనుల ప్రధానరేవు పట్టణం "కళ్యాణ్".
- ఆరికమేడు ఓడరేవు ద్వారా రోమ్‌తో వ్యాపారం జరిగినట్లు ఎరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్‌సి మరియు ప్లీనీ – నేచురల్ హిస్టరీ ద్వారా తెలుస్తుంది.
- విదేశీ వాణిజ్యం వలన రోమ్ నాణెలు ఈ క్రింది ప్రదేశాలలో బయటపడినాయి.
  - కడప జిల్లాలోని అత్తిరాల
  - శ్రీకాకుళం జిల్లాలోని శాలిహుండం
  - విజయవాడ, వినుగొండ, నాగార్జునకొండ, నెల్లూరు
- యజ్ఞశ్రీ శాతకర్ణి నాణెలపై లంగరు వేసిన ఓడగుర్తు ఆనాటి విదేశీ వ్యాపారాన్ని ధ్రువపరుస్తున్నాయి.

## పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియనసీ ప్రకారం:

- ఎగుమతులు: సుగంధద్రవ్యాలు, దంతసామాగ్రి, ముత్యాలు వజ్రాలు, అలంకరణ వస్తువులు
- దిగుమతులు: పగడాలు, కర్పూరం, సిల్కు, మద్యం, బంగారం.

**సాహిత్యం:** శాతవాహనుల అధికార భాష – ప్రాకృతం

- శాతవాహనుల శాసనాలు ప్రాకృతంలో కలవు.
- ప్రాకృత భాషలోని దేశిభాష నుండి తెలుగు ఆవిర్భవించింది.
- శాతవాహన రాజు హాలుడు గొప్పకవి. అతడు ప్రాకృతంలో 'గాథాసప్తశతి' రచించాడు. ఈ గ్రంథం వలన ఆనాటి సాంఘీక జీవన పరిస్థితులు తెలుస్తున్నాయి.

★ గుణాఢ్యుడు 'బృహత్కథ' అనే గ్రంథంను పైశాచిక భాషలో రచించారు. 'బృహత్కథ, బానిస వ్యవస్థ గూర్చి చర్చించి.

★ కుతూహలుడు 'లీలావతి పరిణయం' ను ప్రాకృతభాషలో రచించాడు.

★ శాతవాహనుల కాలంలో వాడే శాసనాలలో ప్రాకృతంతోపాటు దేశీభాష పదాలు కూడా ఉపయోగించబడినవి. దేశీభాష తెలుగు భాషకు మాతృక అయి ఉంటుంది. దేశీభాషనే పైశాచిక భాష అంటారు.

## సంస్కృతం:

★ కుంతల శాతకర్ణి సంస్కృత భాషను ప్రోత్సహించాడు.

★ మహాయాన బౌద్ధులు సంస్కృతంలోనే గ్రంథ రచన చేశారు.

★ శకరాజైన రుద్రదాముడు మొట్టమొదటి పూర్తి సాంస్కృత శాసనం జునాఘడ్ శాసనం వేయించాడు.

★ శర్వవర్మ –కాతంత్ర వ్యాకరణంను సంస్కృతంలో వ్రాసార.

★ వాత్స్యాయనుడు – కామసూత్రాలు సంస్కృతంలో కలవు.

★ శాతవాహనుల కాలంనాటి ప్రధాన సంగీత పరికరాలు, బృదంగం, వీణా, శంఖం.

## శాతవాహనుల కాలం నాటి మత పరిస్థితులు:

★ శాతవాహనుల సామ్రాజ్యాన్ని స్థాపించే నాటికి దక్షిణదేశంలో జైన, బౌద్ధమతాలు ప్రాచుర్యంలో ఉన్నాయి.

★ ఆంధ్రదేశంలో బౌద్ధమతం స్థిరపడి ఉంది.

## వైదికమతం (హిందుమతం):

★ శాతవాహనుల అధికారమతం – వైదికమతం.

★ వేదశ్రీ, యజ్ఞశ్రీ పేర్లను బట్టి శాతవాహన రాజులు వైదికమతాన్ని ఆచరించినట్లు తెలుస్తుంది.

★ వైదికమతానికి మూలం యజ్ఞయాగాదులు.

★ మొదటి శాతకర్ణి, రెండవశాతకర్ణి, గౌతమీపుత్రశాతకర్ణి, మరియు యజ్ఞశ్రీ శాతకర్ణి వంటివారు యజ్ఞయాగాదులు నిర్వహించారు.

★ నానాఘడ్ శాసనంలో శాతవాహనులు వైదిక మతం అవలభించారనడానికి కొన్ని ఆధారాలు కలవు.

★ ఉదా: మొదటి శాతకర్ణి బ్రాహ్మణులకు గోదాన, భూదాన, సువర్ణధానాలు ఇచ్చాడు.

★ నానాఘడ్ శాసనంలో ఈ క్రింది దేవతల ప్రార్థనలు కన్పినాయి. ఇంద్ర, వాసుదేవా, యమ, వరుణ.

★ గౌతమీపుత్ర శాతకర్ణి వర్ణాశ్రమ ధర్మాలను సంరక్షించి, బ్రాహ్మణ కుటుంబాలను పోషించి, ఏకబ్రాహ్మణ ఆగమనిలయ బిరుదుల పొందాడు.

## భాగవతమతం:

| | |
|---|---|
| ఈ మతస్థాపకుడు | శ్రీకృష్ణుడు (వాసుదేవుడు) |
| ఈ మత ప్రధానకేంద్రం | మధురై (ఉత్తరప్రదేశ్) |

★ గాదాశప్తశతిలో భాగవత మతానికి సంబంధించిన రాధాకృష్ణ కథలు, విష్ణుకథలు కూడా ఉన్నాయి.

★ భారత వాఙ్మయంలో మొదటిసారిగా రాధా అనే పాత్రను ప్రవేశపెట్టినవారు – హాలుడు యొక్క గాథసప్తశతి.

**శైవమతం:** శైవమతంలోని మొట్టమొదటిశాఖ పాశుపతశైవం. ఈ కాలంలో అమలులోకలదు.

★ పాశుపతశైవం శాఖ స్థాపకుడు – లకులీశుడు.

★ ఈ మతంలో ఆరాధ్యదైవం – పశుపతిమహాదేవుడు.

★ హాలుడు యొక్క గాథాసప్తశతి శివస్తుతితో ప్రారంభమై గౌరి స్తోత్రంతో ముగుస్తుంది.

★ ఆంధ్రదేశంలోని అతిప్రాచీన శైవమత దేవాలయం – గుడిమల్లం, చిత్తూరు జిల్లాలో కలదు. ఇచట 13 అడుగుల ఎత్తైన భారీ శివలింగం కలదు.

★ శాతవాహన రాజుల పేర్లు శివస్కంధ, శివశ్రీ, నాణేలపై స్వస్తిక్ గుర్తులు కూడా శైవమత ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి.

**జైనమతం:** శాతవాహన స్థాపకుడు శ్రీముఖుడు జైనమతస్తుడు. అతడు జైన ఆలయాలు నిర్మించాడని జైన సాహిత్యం తెలుపుచున్నది. అతడేకాక అతని 52 మంది సేనాధిపతులు ప్రతి ఒకరు ఒక జైన దేవాలయాన్ని నిర్మించినట్లు 'కల్పసిరీప' అనే గ్రంథం తెలుపుచున్నది.

★ జైన గ్రంథమైన కాలకసూరి ప్రబంధం, ప్రతిష్టానపురానికి వచ్చిన కాలకసూరి అనే ఒక మతాచార్యుని శాతవాహనుడు ఆదరించినట్లు తెలుపుచున్నవి.

★ మొదట గుంటుపల్లి జైనమత స్థావరంగా ఉండి, ఆ తర్వాత బౌద్ధమత స్థావరంగా రూపొందింది.

**కొండకుందనా చార్యులు:** ఆంధ్రదేశంలో జైనమతాన్ని ప్రచారం చేసిన ప్రసిద్ధ జైనమతాచార్యుడు. ఇతని అసలుపేరు పద్మనంది బట్టరకుడు.

**రచనలు:** సమయసారం (ముఖ్యరచన – ప్రాకృతం)
నియమసారం
ప్రవచనాసారం
ఆయనసారం
పంచాస్టికాయం.

★ జైనులు ఆంధ్రదేశంలో జైనమత సమావేశం జరిపిన ప్రాంతం: వెంకటాపురం (బెజవాడ సమావేశం)

★ తెలంగాణలో ప్రసిద్ధి జైనమత కేంద్రం: కొలనుపాక (నల్గొండ జిల్లా)

**బౌద్ధమతం:** శాతవాహన యుగంలో బౌద్ధమతం స్వర్ణయుగాన్ని అనుభవించింది. శాతవాహనులు వైదిక మతస్థులు అయినప్పటికి వారు బౌధులను ఆధరించి అనేక దానాలు చేశారు.

★ ఆంధ్రదేశంలో బాగా ప్రచారంలో ఉన్న బౌద్ధమతశాఖ మహాయానము లేదా మహాసాంఘీకం.

★ ఈ మత ప్రధానకేంద్రం ధాన్యకటకం

★ ఈ శాఖ ప్రారంభకుడు అశ్వఘోషుడు

★ మహాసాంఘికులకే చైత్యులు అనే పేరు కలదు.

★ అందుకే ఇచ్చట బౌద్ధమతవాదులను చైత్యకవాదం అంటాయి

★ ఆచార్యనాగార్జునుడు: ఆంధ్రదేశంలో మహాయాన బౌద్ధమతాన్ని విస్తరింపచేసిన వారు ఆచార్యనాగార్జునుడు.

★ యజ్ఞశ్రీ శాతకర్ణి కాలంలో నాగార్జున కొండలో నివసించాడు.

★ ఇతడు అమరావతి మహాస్థూపానికి ప్రాకారాన్ని నిర్మించాడు

★ మహాయాన బౌద్ధాన్ని సంస్కరించేందుకు నాగార్జునుడు మాధ్యమిక దర్శనాన్ని రూపొందించాడు.

★ నాగార్జునాచార్యుని గురించి తెలుసుకోవడానికి ప్రధాన ఆధారగ్రంథం లంకవతార సూత్ర వృత్తి.

★ నాగార్జునుడు శ్రీ పర్వతంలో తన పేరుతో నాగార్జున విశ్వవిద్యాలయాంను ఏర్పాటు చేశాడు.

★ నాగార్జునుడు 2వ బుద్ధునిగా ప్రసిద్ధిచెందాడు.

★ బౌద్ధ తాత్విక గ్రంథాలను రచించాడు.

★ నాగార్జుని గ్రంథాలు (24 గ్రంథాలు సాంస్కృతిక భాషలో కలవు)

1. మాధ్యమిక శాస్త్రం
2. సృహల్లేఖ
3. రత్నావళి
4. ఉపదేవం
5. బుద్ధ మార్గాలుకారశాస్త్రం
6. ద్వాదశముఖశాస్త్రం వంటివి.

**మహాప్రజ్ఞపారమత శాస్త్రం:**

★ విజ్ఞానానికి సరిహద్దు అని అర్థం

★ నాగార్జునుడు ఈ గ్రంథంలోనే మాధ్యమికవాదం, శూన్యవాదలను ప్రతిపాదించాడు.

★ ఈ గ్రంథం మహాయాన బౌద్ధమతాలకు మూలగ్రంథం

★ నాగార్జుని గ్రంథంలో ప్రజాధారన పొందిన గ్రంథం సృహల్లేఖ. రత్నావళి అనే గ్రంథం పరిపాలనా సమాచార విషయాన్ని సూచిస్తుంది. రసవిధానం అనే అధ్యయలలో నాగార్జునుడు రసవాద సిద్ధాంతం గురించి వివరించారు. అందుకే ఈ గ్రంథాన్ని రసరత్నాకరం లేదా రసరతానవళి అని కూడా అంటారు.

★ ఆచార్య నాగార్జునుడు సాపేక్ష సిద్ధాంతంను (థియరీ ఆఫ్ రెవిటిలిటి) ప్రవేశపెట్టాడు.

★ నాగార్జునుడు శ్రీపర్వతం (నాగార్జునకొండ) లో అనేక గ్రంథాలను సేకరించినట్లుగా పాహియాన్ రచనలు ద్వారా తెలుస్తుంది.

★ 1926లో నాగార్జునకొండను కనుగొన్నది ఎ.ఆర్. సరస్వతి.

★ నాగార్జుని యొక్క ప్రియశిష్యుడు ఆర్యదేవుడు.

**నాగార్జుని బిరుదులు:**

- ఇండియన్ ఐన్‌స్టీన్
- ఇండియన్ మార్టిన్‌లూథర్
- 2వ బుద్ధుడు
- మాధ్యమికవాద ప్రవక్త

★ శాతవాహన కాలంలో రాజ్యస్త్రీలు, సాధారణ ప్రజలు, వర్తకులు, వృత్తిపనివారు అందరూ బౌద్ధమతాన్ని ఆదరించి అంతులేని దానాలు చేశారు.

★ గోవర్ధన పట్టణంలో వృషభదత్తుడు ఒక నేతపనివారి శ్రేణివద్ద 2000 కర్షకపనాలు నిధిని ఏర్పాటుచేసి దాని పై వచ్చే వడ్డీతో బౌద్ధ సన్యాసులకు ప్రతి సంవత్సరం బట్టలు ఇచ్చే ఏర్పాటు చేశాడు.

★ నాసిక్ విహారానికి 3500 కర్షకపనాలు విరాళం ఇచ్చిన మహిళ – విష్ణుదత్త.

★ నాగానిక నానాఘడ్ గుహను తొలిపించి బౌద్ధులకు అంకితం చేసింది.

★ గౌతమీబాలశ్రీ భద్రనీయ శాఖకు చెందిన బౌద్ధభిక్షువులకు ఒక గుహ విహారాన్ని నిర్మించి దానం చేసింది.

★ గౌతమీపుత్ర శాతకర్ణి బౌద్ధ సన్యాసులకు తన సొంత భూమిలో నూరునివర్తనాల భూమిని దానం చేశాడు. అతడు సాంచీ స్థూపానికి తోరణాలు చెక్కించాడు.

★ రెండవ పులోమావి కార్లేగుహ విహారంలో ఉన్న మహాసాంఘిక బౌద్ధ భిక్షువులకు ఒక గ్రామాన్ని దానం చేశాడు.

★ యజ్ఞశ్రీ శాతకర్ణి ఆచార్య నాగార్జునుకి శ్రీపర్వత విహారాన్ని నిర్మించి ఇచ్చాడు. దీనికి "మహాచైతన్యం" అని పేరు.

★ అమరావతి ఆనాటి గొప్ప విశ్వవిద్యాలయంగా ప్రసిద్ధిచెందింది.

★ ధాన్యకటకం మహాసాంఘిక శాఖకు ప్రధాన కేంద్రమైంది.

★ ఆంధ్రలో ప్రారంభమైన బౌద్ధంను చైత్యకవాదమని అంటారు.

★ ఆంధ్రలో బౌద్ధమత చైత్యక వాదశాఖలు (5)

1. పూర్వశైలి – ధాన్యకటకం
2. అపరశైలి – శ్రీపర్వతం
3. ఉత్తరశైలి – జగ్గయ్యపేట
4. రాజగిరిక – గుంటుపల్లి
5. సిద్ధార్థక – గుడివాడ.

**స్థూపం:** బుద్ధుని అవశేషాలపై నిర్మించిన నిర్మాణాలను స్థూపాలు అంటారు. ఇవి మూడు రకాలు:

1. ఉద్దేశిక స్థూపాలు: బుద్ధునిపై భక్తి భావనను వెల్లడిస్తూ నిర్మించినవి.
2. ధాతుగర్భస్థూపాలు: బుద్ధని అవశేషాలపై నిర్మించబడిన స్థూపాలు.
   ఆంధ్రాలో ధాతుగర్భస్థూపాలు – నాగార్జునకొండ, అమరావతి, జగ్గయ్యపేట, శాతిహుండం, భట్టిప్రోలు.
3. పారిభోజక స్థూపాలు: గొప్ప భౌద్ధచార్యులు ఉపయోగించిన వస్తువులపై నిర్మించబడిన స్థూపాలు.

**అమరావతి స్థూపం:** ఆంధ్రదేశపు స్థూపాలన్నింటిలో పెద్దది మరియు విశిష్టమైనది.

★ కల్నల్‌మెకంజి (పురావస్తుశాస్త్రవేత్త) 1797 సం॥లో దీనిని వెలికితీసినాడు.

★ ఈ స్థూప మరమ్మత్తుకై అశోకునిచే పంపబడిన బౌద్ధమతాచార్యుడు మహాదేవబిక్షువు.

★ ఆంధ్రదేశంలో బౌద్ధమతాన్ని ప్రచారం చేసిన మొదటి బౌద్ధ మతాచార్యుడు మహాదేవబిక్షువు.

- బౌద్ధ సన్యాసుల విశ్రాంతి మందిరాలను విహారాలు అంటారు.
- బౌద్ధ సన్యాసుల ప్రార్థనా మందిరాన్ని చైత్యం అంటారు
- సంఘరామము విహారము + చైత్యము (విద్యాభ్యాసాలకు అనుకూలమైనవి)

★ ఆంధ్రదేశంలో రాతిని తొలిచి నిర్మించిన ఏకైక బౌద్ధ గృహాలయం - గుంటుపల్లి.

★ ఆంధ్రప్రదేశ్‌లో అతిప్రాచీన బౌద్ధస్థూపం - భట్టిప్రోలు.

★ శిల్పశైలి: భారతదేశంలో 3 రకాలైన శిల్పశైలాలు కలవు.

1. గంధారశైలి కుషాణులచే ప్రవేశపెట్టబడింది.
2. మధురశైలి శుంగవంశంతో ప్రారంభమైంది.
3. అమరావతి శైలి శాతవానకాలంతో ప్రారంభమైంది.

● అమరావతి శైలి అత్యంత అందమైన అలంకారప్రాయమైంది.

● అమరావతి శిల్పం జీవకళ ఉట్టిపడే శిల్పసాంప్రదాయంనకు చెందినది.

★ చిత్రలేఖనం: అజంతాగుహలోని 9, 10 గుహలు శాతవాహన కాలానికి చెందినవి. 10వ గుహలోని శ్వేతగజజాతక అనే చిత్రం శాతవాహన యుగానికి చెందినది.

## 5. ఇక్ష్వాకులు (క్రీ.శ. 225 - 300)

○ స్థాపకుడు : వాసిష్టీపుత్ర శ్రీశాంతమూలుడు

○ రాజలాంఛనం : శ్రీ పర్వతీయులుగా ప్రసిద్ధి

○ రాజధాని : విజయపురి

○ చిహ్నం : సింహం

○ రాజభాష : ప్రాకృతం

○ మతం : వైష్ణవం, బౌద్ధమతం

○ శాసనాలు :
 1. నాగార్జునకొండ
 2. జగ్గయ్యపేట
 3. అమరావతి

○ గొప్పవాడు : వీరపురుషదత్తుడు

○ చివరివాడు : రుద్రపురుషదత్తుడు

★ శాతవాహనుల చివరి పాలకుడైన మూడవ పులోమావిని ప్రారదోలి ఇక్ష్వాక రాజ్యం స్థాపించబడింది.

★ వీరు పరిపాలించిన ప్రాంతం విజయపురి (నాగార్జునకొండ) ను రాజధాని చేసుకొని సుమారు 75 సం॥లు నలుగురు రాజులు పరిపాలించారు.

★ వీరి రాజధాని కృష్ణా, గోదావరి ప్రాంతాల మధ్య కలదు.

★ వీరిని శ్రీ పర్వతీయులుగా వర్ణించిన గ్రంథం మత్స్యపురాణం. ఆంధ్రభృత్యులుగా, అయోధ్యనేలిన సూర్యవంశీయులుగా, శ్రీరాముని వంశస్థులుగా వీరు ప్రసిద్ధికెక్కారు.

★ విష్ణుపురాణం ఉత్తరభారత్‌కు చెందిన ఇక్ష్వాకులు దక్షిణభారత్‌లో రాజ్యాన్ని స్థాపించినట్లుగా పేర్కొంటుంది.

★ ఇక్ష్వాకు అనేపేరు ఇక్షు పదం నుండి వచ్చింది. ఇక్షు అనగా చెరకు.

★ ఇక్షు (చెరకుగడ) చిహ్నాన్ని తమ తెగకు చిహ్నంగా చేసుకోవడం వలన వీరు ఇక్ష్వాకులు అయ్యారని ప్రముఖ చరిత్రకారుడు బి.ఎస్.ఎల్. హనుమంతరావు పేర్కొన్నాడు.

★ భారతదేశ చరిత్రలో తొలిసారిగా దేవాలయాలు నిర్మించిన రాజవంశం - ఇక్ష్వాకులు

★ ఇక్ష్వాకుల కాలంలో నాగార్జునకొండ సుప్రసిద్ధ విద్యాకేంద్రంగా వర్ధిల్లింది.

★ ఇక్ష్వాకుల కాలంలో ఆంధ్రదేశంలో బౌద్ధమతం విరసిల్లింది.

### ఇక్ష్వాకుల రాజ్యపరిణామ క్రమము:

★ మత్స్యపురాణం 7 గురు ఇక్ష్వాకుల గూర్చి తెల్పుతుంది.

★ నాగార్జునకొండ జగ్గయ్యపేట శాసనాల ప్రకారం ఇక్ష్వాక రాజులు 4 గురు.

### 1. వాశిష్టిపుత్ర శ్రీ శాంతమూలుడు:

★ ఇక్ష్వాక రాజ్య స్థాపకుడు.

★ శాతవాహనుల చివరివాడైన మూడవపులోమాని ప్రారదోలి ఇక్ష్వాకు రాజ్యాన్ని స్థాపించాడు.

★ ఇతడు విజయపురిని రాజధానిగా చేసుకొని పరిపాలించాడు

★ ఇతడు ఇక్ష్వాక వంశంలో మహారాజ అనే బిరుదును పొందాడు.

★ ఇతడు వైదికమతం, పౌరాణిక మతాలను ఆదరించాడు.

★ వాశిష్టపుత్ర శాంతమూలుడు జరిపించిన క్రతువులు, అతనికి వైదిక మతం పట్ల ఉన్న ఆసక్తిని, అభిమానాన్ని సూచిస్తాయి.

★ అశ్వమేధ, అగ్నిహోత్ర, వాజ్‌పేయ వంటి యాగాలు జరిపించాడు.

★ ఇతడు వ్యవసాయాభివృద్ధికి పాటుపడ్డాడు. దీని కోసం బంగారు నాణాలను, గోవులను, నాగళ్ళను, భూమిని దానం చేసినట్లుగా నాగార్జునకొండ శాసనం తెలుపుతుంది.

★ ఇతని పాలనాకాలంలోనే రోమన్‌లు విజయపురిలో ఒక స్టేడియంను నిర్మించినట్లుగా ఆధారాలు లభించాయి.

### ఇతని బిరుదులు:

1. శతసహస్రహలిక
2. మహారాజ
3. మహా సేనాధిపతి

★ తన కుమారుడు వీరపురుషదత్తుడికి తన చెల్లెల్ల కుమార్తెలను ఇచ్చి వివాహం జరిపించాడు.

★ ఉజ్జయిని పాలకుడు క్షేత్రవంశానికి చెందిన రుద్రసేనుని కుమార్తె రుద్రబట్టారకను తన కుమారునికి ఇచ్చి వివాహం జరిపించినట్లు నాగార్జున కొండ శాసనం తెలియపరుస్తుంది.

★ శ్రీశాంతములుడి భార్య : మఠరిశ్రీ

★ కూతురు : అటవీశాంతశ్రీ

★ సోదరీమణులు : శాంతశ్రీ, హర్మశ్రీ

**శాంతశ్రీ:** శాంతశ్రీ లేదా శాంతిసిరి పుగియ వంశస్థుడైన వశిష్టపుత్ర కందశ్రీకి ఇచ్చి వివాహం చేశాడు. ఇతడు కుహసేనాధిపతి, మహాస్థలవరుడు. కావున శాంతిశ్రీ మహాస్థలవరి, మహాదానపత్ని అని బిరుదులు దరించింది.

★ శాంతశ్రీకి స్కందసాగరుడు అనే కుమారుడు, శాంతిశ్రీ అనే కుమార్తెకలదు.

★ ఇక్ష్వాకుల కాలంలో శిధిలమైన మహాచైతాన్ని శాంతిసిరి పున: నిర్మాణం చేయించింది.

★ వీరపురుషదత్తుని ఆరవ రాజ్య కాలంలో భవంత ఆనందుడు అనే బౌద్ధ ఆచార్యుడు ఆ చైత్యానికి కొన్ని మరమ్మతులు చేయించాడు. ఆ సమయంలో శాంతిసిరి ఒక స్తంభాన్ని ప్రతిష్ఠించి 170 దీనార మాషకాలను దానం చేసింది. ఆ శాసనంలో వీరపురుషదత్తుని విజయాలను పేర్కొంటు అతనికి ఆయురారోగ్యాలు కలగాలని రాజ్యాభివృద్ధి జరగాలని కోరింది.

**హర్మ్యశ్రీ:** శాంతముని చెల్లెలు హర్మ్యశ్రీ వీరపురుషదత్తుని 6వ రాజ్యకాలంలో తన తల్లి గౌరవార్థం నాగార్జున కొండలోని అపర వహావినయశైలిశాఖకు చెందిన మహాచైత్యంతో ఒక స్తంభాన్ని ప్రతిష్ఠించి తన వాళ్ళందరికి నిర్యానం కలగాలని కోరింది.

**అటవీశాంతశ్రీ:** వశిష్టపుత్ర శ్రీ శాంతములుడి కుమార్తె.

★ అటవీశాంతశ్రీ ధనిక వంశానికి చెందిన మసుసూపతి, మహాదండనాయక స్కంద విశాకునికి ఇచ్చి వివాహం చేశారు.

★ అటవీశాంతశ్రీ వీరపురుషదత్తుని 6వ రాజ్యకాలంలో మహా చైత్య నిర్మాణానికి ఒక ఆయక స్తంభాన్ని ప్రతిష్టించింది.

## 2. వీరపురుషదత్తుడు (క్రీ.శ. 245 – 265):

★ వశిష్టపుత్ర శ్రీ శాంతమూలుడి కుమారుడు.

★ ఇక్ష్వాకుల రాజులందరిలో గొప్పవాడు.

★ ఇతడు మొదట వైదిక మహాభిమానిగా ఉండి తర్వాత బౌద్ధ మతానికి మారాడు.

★ ఇతడు శైవమతంను ద్వేషించినట్లు శివలింగాన్ని కాళ్ళతో తొక్కుతున్నట్లు ఉన్న శిల్పాలు నాగార్జున కొండలో బయటపడ్డాయి.

★ ఇక్ష్వాకుల రాజులలో బౌద్ధమతం స్వీకరించిన ఏకైక వ్యక్తి – వీరపురుషదత్తుడు.

★ వీరి కాలంలోనే మేనత్త కుమార్తెలను వివాహమాడే సాంప్రదాయం ప్రారంభమైంది.

★ ఇతను యొక్క బట్టపురాణిలు భట్టిమహాదేవి, రుద్రభట్టారిక

★ ఇతను మేనత్తకుమార్తెలను వివాహమాడినారు.

★ రుద్రబట్టారిక మహాచైత్య నిర్మాణానికి ఒక ఆయక స్తంభాన్ని దానం చేసింది.

★ ఇతని పాలనాకాలంలోనే శ్రీ పర్వత విశ్వనిర్యాలయం ప్రారంభమైంది. ఇది భారతదేశంలో మొట్టమొదటి బౌద్ధవిశ్వవిద్యాలయం.

★ వీరపురుషదత్తుడు పాలనాకాలంలో శ్రీపర్వతంలో పుష్పభద్రాలయంను నిర్మాణంను ప్రారంభించగా ఇతని కుమారుడు ఎహువల శాంతములుడు పూర్తిచేశాడు.

★ ఇతని పాలనాకాలంలో మహాదేవబిక్షువు అనే బౌద్ధమతాచార్యుడు పల్లవబుగ్గ ప్రాంతంలో బౌద్ధమత ప్రచారం చేసి లక్షమందితో సింహాళానికి చేరినట్లుగా మహావంశం ద్వారా తెలుస్తుంది.

★ ఇతని మేనకోడలు – ఉపాసిక భోదిశ్రీ ఈమె బౌద్ధమతంనకు విశేషమైన సేవలు అందించింది.

★ వీర పురుషదత్తుని రాజా బండాగారికుడు – భోదిశర్మ.

★ ఇతని పాలనావివరాలు గూర్చి తెలపబడిన శాసనాలు: నాగార్జునకొండ, అమరావతి, జగ్గయ్యపేట, అల్లూరుశాసనాలు.

## ఎహువల శాంతమూలుడు (క్రీ.శ. 265 –290):

★ వీరపురుషదత్తుడు, బట్టి మహాదేవిల కుమారుడు.

★ ఇతని పాలనాకాలంలో దక్షిణ భారతదేశంలో మొదటిసారిగా సంస్కృతంలో శాసనంలు వెయ్యిబడినవి.

★ హిందూదేవాలయాలు నిర్మాణంను ప్రారంభించిన మొదటిరాజు ఎహువుల శాంతమూలుడు.

★ తన తండ్రి వీరపురుషదత్తుడి పాలనాకాలంలో ప్రారంభమైన "పుష్పభద్ర ఆలయం" నిర్మాణంను ఇతడు పూర్తిచేశాడు.

★ ఇతని పాలనాకాలంలో నాగార్జునకొండలో నిర్మింపబడిన దేవాలయాలు:

★ పుష్పభద్ర నారాయణస్వామి దేవాలయం.

★ కార్తికేయుని ఆలయం

★ నందికేశ్వర ఆలయం

★ నవగ్రహ ఆలయం

★ శాసనాల్లో సం॥లను చెక్కించిన మొదటి ఆంధ్రరాజు ఎహువుల శాంతమూలుడు.

★ ఇతని యొక్క సేనాపతి "ఎలిసిరి" నాగార్జున కొండవద్ద "కుమారస్వామి దేవాలయం" నిర్మించాడు.

★ అభిరాజు శకసమని సేనాని 'శివసేనుడు' నాగార్జున కొండ వద్ద "అష్టభుజ నారాయణ్వామి దేవాలయం" నిర్మించాడు.

★ ఇతడు తన తల్లి "భట్టిమహాదేవి" పేరుతో నాగార్జునకొండ వద్ద బహుశృతియులు (బౌద్ధంలో ఒక శాఖ) బిక్షువుల కోసం ఒక విహారంను నిర్మించాడు.

★ ఇతడి సోదరి కొడబలిసిరి నాగార్జునకొండపై బౌద్ధవిహారాని నిర్మించింది.

**రుద్రపురుషదత్తుడు:** ఇతడు ఇక్ష్వాకుల్లో చివరివాడు.

★ ఇతడు పరిపాలన గూర్చి నాగార్జునకొండ, గురజాల శాసనాలు తెల్పుతున్నాయి.

★ ఇతడు కాలంలో సమాధుల దగ్గర ఛాయ స్థంభాలను నిర్మించే సాంప్రదాయం ప్రారంభమైంది.

★ సింహవర్మ ఇక్ష్వాకు రాజ్యాన్ని అంతంచేసి పల్లవ రాజ్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఇతడి మంచికల్లుశాసనం (సింహావర్మ) తెలుపుతుంది.

## ఇక్ష్వాకుల పరిపాలనావ్యవస్థ:

★ శాతవాహనుల పాలనా విధానాన్ని కొద్ది మార్పులతో ఇక్ష్వాకులు అనుసరించారు.

★ వారిపరిపాలన గూర్చి తెలుసుకోవడానికి శాసనాలే ప్రధాన ఆధారం.

★ వీరి శాసనాలు మహాతలవర, మహాసేనాపతి, మహాదండనాయక, కోష్టాగారిక (కోశాధికారి) అనే అధికారులను పేర్కొన్నాయి.

★ మహాతలవరలు సామంత స్థాయి కలిగిన అధికారులు వారు శాంతి భద్రతలను కాపాడేవారు.

★ మహాసేనాపతి సైనిక వ్యవహారాలను చూసేవాడు.

★ మహాదండనాయకుడు నేర విచారణచేసి, శిక్షలు విధించేవాడు. అంటే న్యాయపరమైన విధులను నిర్వహించేవాడు.

**ఆదాయ, వ్యయాలు:**

★ ప్రభుత్వానికి భూమిశిస్తే ప్రధాన ఆదాయం మార్గం. దానిని 'భాగ' అనేవారు. అంటే పంటలో రాజభాగమని అర్థం.

★ సాధారణంగా, పంటలో 1/6 వ వంతును భూమిశిస్తుగా వసూలు చేసేవారు.

★ 'భోగ' అనే మరోక రకమైన భూమిశిస్తును స్థానిక పాలకులు వసూలు చేసుకొని అనుభవించేవారు.

★ ధనరూపంలో "హిరణ్య" లేదా 'దయా', ధాన్యరూపంలో 'మేయా' అనే పన్నును వసూలు చేసేవారు.

★ పరిశ్రమలు, వృత్తులు, వ్యాపారంపైన 'కర' అనే పన్నును వసూలుచేసేవారు.

★ మతపరిస్థితులు:

★ అధికారమతము : శైవము

★ ఆదరించిన మతము : బౌద్ధము (ఇక్ష్వాకుల రాణులు ఎక్కువగా బౌద్ధమతాన్ని ఆదరించారు.)

★ సాంఘీక దురాచారం : సతీసహగమనం.

★ భారతదేశంలో ఏ ఇతర ప్రాంతంలో లభించని "యాంపిధియేటర్" (క్రీడావేదిక) అవశేషాలు నాగార్జునకొండ లోయలలో లభ్యమయ్యేయి.

★ శాసనాలపై సంవత్సరాలను ప్రస్తావించే ఆచారం కూడా వీరే ప్రవేశపెట్టారు.

★ శైవ, వైష్ణవ మతాలు:

★ మొదటి శాంతమూలుడు ఉత్తరభారత్‌నుండి అనేకమంది బ్రాహ్మణులను రప్పించి వారికి అగ్రహారాలు దానం చేశాడు.

★ ఈయన అశ్వమేధ, వాజపేయ వంటి వైదిక క్రతువులను నిర్వహించారు.

★ ఇతడు విరూపాక్షపతి (శివుడు), మహాసేన (స్కంద) పాదభక్తుడు.

★ ఎహువుల శాంతమూలుడు పుష్పభద్రస్వామి ఆలయం (శివాలయం) ను నాగార్జునకొండలో అష్టభుజస్వామి (వైష్ణవాలయం) ను నిర్మించాడు.

★ బౌద్ధం: ఇక్ష్వాకు రాజులలో ఒక వీరపురుషదత్తుడు మాత్రమే బౌద్ధమతంను అనుసరించాడు. ఇక్ష్వాకల రాణులు కూడా బౌద్ధమతాన్ని ఆదరించారు.

★ వీరగల్లుపూజ: ఇక్ష్వాకుల కాలంనాటి యుద్ధంలో మరణించిన వీరులకు శిలలు ప్రతిష్ఠించి పూజించే వీరగల్లుల పూజ ప్రారంభమైంది. అట్టి శిల్పాలు నాగార్జునకొండలో కనిపించాయి.

★ ఇక్ష్వాకుల కాలంలో ఆగమశాసనాలు (గర్భగుడి, అంతితాళం, మండపం, ధ్వజస్థంభం, ప్రాకారం) ప్రకారం ఆలయాలు నిర్మించబడ్డాయి.

★ ఇక్ష్వాకుల కాలంనాటి శిల్పాలలో అతిముఖ్యమైనది – మందాత శిల్పం. ఇది జగ్గయ్యపేటలో కనుగొనబడింది.

★ ప్రపంచంలో ఏకైక ద్వీపమ్యూజియం నాగార్జునకొండలో బయటపడింది. నాగార్జునకొండలో బయటపడ్డ కట్టడాలు ప్రాకారాలు, రాజప్రసాదం, ఆగడ్తా, కర్మకాండం, బహిరంగ ప్రదర్శనశాల(స్టేడియం).

## 6 బృహత్‌పలాయనులు

★ (క్రీ.శ. 300 – 325)

★ ఇక్ష్వాకుల పతనాంతరం కృష్ణానది దక్షిణ ప్రాంతాన్ని పల్లవులు స్వాదీనపరుచుకోగా ఉత్తరముఖ ద్వారాంలో బృహత్ పలాయనులు విజృంభించారు.

★ రాజ్యస్థాపకుడు : జయవర్మ

★ రాజధాని : కోడూరు (కృష్ణాజిల్లా – గుంటూరు)

★ ఇష్టదైవం : మహేశ్వరుడు

★ బృహత్‌పలాయన అనేది గోత్రం పేరు.

★ బృహత్‌పలాయనలు గూర్చి తెలియజేస్తున్న ఏకైక శాసనం : కొండముది తామ్రశాసనం (ప్రాకృతభాష) దీనిని జయవర్మ వేయించాడు.

★ జయవర్మ కోడూరు హారంలోని "సంతూర" గ్రామాన్ని బ్రహ్మదేయంగా 8 మంది బ్రాహ్మణులకు ఇచ్చాడు.

★ పల్లవుల ప్రోత్సాహంతో బ్రాహ్మణమతం విజృంభిస్తుందని బౌద్ధమతం పరాజయాలలో ఉందని కొండముడి తామ్రశాసనం ద్వారా తెలుస్తుంది.

★ జయవర్మ పల్లవుల చేతిలో ఓడిపోయారు.

## 7. శాలంకాయనులు

★ ఇక్ష్వాకుల పతనానంతరం అధికారంను (ఉత్తరాంధ్ర) చేపట్టినవారు శాలంకాయనులు.

★ రాజధాని: వేంగి (పశ్చిమగోదావరిలోని పెదవేగి)

★ రాజ్యస్థాపకుడు: విజయదేవవర్మ

★ అధికారమతం : శైవము

★ శాలంకాయనులు చిత్రరధస్వామి (సూర్యభగవానుడు) భక్తులు.

★ అధికార లాంఛనం : వృషభం

★ శాలంకాయ అనేది గోత్ర (శాలంకాయపక్షి) నామము.

★ శాలంకాయ అనగా నంది అని అర్థము.

★ శాలంకాయన రాజ్యంగూర్చి టాలమి తన గ్రంథమైన +బఅబ్ శీ స్త్రవశీస్త్రతీఖుజూష్టఎ లో పేర్కొన్నాడు.

★ సముద్రగుప్తుడు దక్షిణదేశ దండయాత్ర సందర్భంలో అతని విజయాల గురించి పేర్కోనే సందర్భంలో అలహాబాద్ శాసనంలో ప్రస్తావించబడిన వేంగిరాజు హస్తివర్మ.

**విజయదేవవర్మ:**

★ శాలంకాయన వంశస్థాపకుడు

★ ఈయన అశ్వమేదయాగాన్ని చేశాడు.

**మొదటిహస్తివర్మ:**

★ శాలంకాయనులో గొప్పవాడు మొదటిహస్తివర్మ.

★ ఇతడు "విష్ణుదేవాలయాలను" ఎన్నింటినో నిర్మించాడు.

★ బిరుదులు : నానాప్రకార విజయస్య, అనేక సమలావస్త విజయ.

**రెండవనందివర్మ:**

★ ఈయన పెదవేగీశాసనం మరియు కోల్లేరు శాసనాలను వే యించాడు.

★ ఈయన విష్ణుదేవునికి భూదానం చేసినట్లుగా మరియు విష్ణు ఆలయాలు ఆంధ్రదేశంలో నిర్మించినట్లుగా పెదవేగిశాసనం తెలియజేస్తుంది.

**విజయనందివర్మ:**

★ శాలంకాయనులలో చివరివాడు.

★ ఇతని శాసనం "గుంటుపల్లి శాసనం".

**ముఖ్యవిషయాలు:**

★ భారత్‌లోనే మొదటిసారిగా తండ్రిని దైవంగా పూజించే "బప్పభట్టరక" (తండ్రి పాదాలను పూజించేవారు) ఆచారం మొదలైంది.

★ వీరి పరిపాలనాకాంలోనే భారత తర్కశాస్త్ర పితామహుడు దిగ్నాగుడు మరియు అతని సమకాలినుడైన భావవివేకుడు ఉన్నట్లుగా తెలుస్తుంది.

★ బర్మాలో బౌద్ధమత ప్రచారానికై శాలంకాయనులు పంపిన సింహాళ పండితుడు – బుద్ధదత్తుడు.

★ శాలంకాయనుల రాజ్యాన్ని విషయాలుగా విభజించారు.

★ వారి పాలనాకాలం నాటి గ్రామాధికారిని గ్రామాధికృతుడు అంటారు.

★ మాడజికుడు – రహదారి సుంకాలు వసూలు చేసే అధికారి.

★ అరక్షాదికృతులు – శాంతిభద్రతలను కాపాడే అధికారులు

★ గౌల్మికుడు – గ్రామాల వెలుపల ఉండే రక్షకులు.

★ వలజతి – గ్రామాధికృతుడు.

★ రజ్జుక – భూములను పగ్గాలతో కొలిచి పన్నులు నిర్ణయించేవాడు.

## 8. ఆనంద గోత్రికులు

★ రాజ్యస్థాపకుడు : కందారరాజు

★ రాజధాని : కపోతకందారపురం

★ త్రికూట పర్వతాధిపతులుగా ప్రసిద్ధి.

★ త్రికూటపర్వతం అనగా కోటప్పకొండ.

★ కృష్ణానది దక్షిణ భాగాన్ని కర్మరాష్ట్రం అంటారు.

**కందారరాజు:**

★ ఆనంద గోత్రికులలో గొప్పవాడు – కందారరాజు.

★ ఇతడు రాజ్యాన్ని కృష్ణానదీతీరం నుండి త్రికూటపర్వతం (కోటప్పకొండ) వరకు విస్తరించాడు.

★ ఇతని యొక్క శాసనం : చేజర్ల శాసనం

★ బిరుదులు : కృష్ణవేనానాదుడు, త్రికూట మలయాధిపతి.

**దామోదరవర్మ:**

★ దామోదరవర్మ చేజర్లలో (గుంటూరు) కపోతేశ్వరాలయంను నిర్మించాడు.

★ ఇది మొదటి బౌద్ధచైత్యాలయంగా వుండగా ఈ రాజు శివాలయంగా మార్చాడు.

★ దామోదరవర్మ బ్రాహ్మణులకు కంగూరు గ్రామాన్ని దానం చేశాడు.

★ దామోదరవర్మ మట్టిపాడు శాసనాన్ని ప్రాకృతం మరియు సంస్కృతంలో వేయించాడు.

★ ఇతని యొక్క బిరుదు: హిరణ్య గార్భోద్భవ.

★ అత్తివర్మ: ఈయన గోరంట్లశాసనం వేయించాడు.

★ ఆనంద గోత్రికుల కాలంనాటికి తెలుగుభాషా పరిణామం చెందింది.

## 9. విష్ణుకుండినులు

★ రాజ్యస్థాపకుడు : మొదటి ఇంద్రవర్మ

★ రాజధాని : వినుకొండ (గుంటూరు జిల్లా) పెదతలమ్మలగూడెం లేదా ఇంద్రపాలనగరం.

★ అధికారభాష : సంస్కృతం

★ అధికారమతం : వైదికం

★ కులదైవం : శ్రీ పర్వతస్వామి.

★ వీరినాణేలపై గల చిహ్నం : నంది.

★ రాజముద్రిక పై ఉన్న చిహ్నం : గరుడ ప్రతిమ.

★ గణపతిని పూజించడం వీరికాలం నుండి ప్రారంభం అయింది.

★ హిందూ గుహాలయాలు ఆంధ్రలో మొదటగా నిర్మించినవారు విష్ణుకుండినులు.

★ వీరు కందార రాజుల నుంచి త్రికూటమలయ అనే బిరుదుని పొందారు.

**మొదటి మాధవవర్మ:** రాజ్య స్థాపకుడు.

★ ఇతడు వాకాటక రాజకన్యను వివాహమాడి తన బలమును పెంచుకొన్నాడు.

★ మొదట మాధవవర్మ కాలంలో బౌద్ధమతం రాజాదరణ తగ్గి, వైదికమతం అభివృద్ధి చెందును.

★ తెనాలి, ఒంగోలు ప్రాంతాలు ఆనందగోత్రికుల నుండి ఆక్రమించెను.

**రెండవ మాధవవర్మ:**

★ ఇతడు రాజధానిని వినుకొండ నుండి దెందులూరుకు మార్చాడు.

★ దేశంలోనే మొదటిసారిగా నరమేదయాగం చేసిన రాజు (పినాకరభట్టు అనే బ్రాహ్మణుని వధించి)

★ **2వ మాధవవర్మ** పద్మాసనంలో ఉన్న బుద్ధ విగ్రహాన్ని ధ్వంసంచేసి శయనిస్తున్న విష్ణుమూర్తి విగ్రహంగా మార్చాడు. ఇదే నేటి అనంత పద్మస్వామి దేవాలయం (గుంటూరుజిల్లా)

★ అమరావతి బౌద్ధస్థూపం కూడా 2వ మాధవవర్మ కాలంలోనే బౌద్ధుల చేతిలో నుండి హిందువుల చేతికివచ్చి అమరేశ్వరాలయముగా రూపొందింది.

★ ఇతని బిరుదు – త్రికూటమలయాధిపతి.

**మూడవమాధవవర్మ:** రాజ్యాన్ని ఎక్కువ సంవత్సరాలు పరిపాలించినవాడు.

★ ఈయన న్యాయానికి ప్రతినిధిగా పేర్కోనబడ్డాడు.

★ తన కుమారుని రథం క్రిందపడి బీద బ్రాహ్మణుడు మరణించగా ఈ రాజు తన కుమారునికి మరణశిక్ష విధించగా విజయవాడ కనకదుర్గ అమ్మవారు ఈ రాజు పై సువర్ణవర్షాన్ని కురిపించి ఆ బ్రాహ్మణున్ని బ్రతికించినట్లుగా దుగ్గెపల్లి దుగ్గెన యొక్క ప్రభోద చంద్రోదయం అనే గ్రంథం ద్వారా తెలుస్తుంది.

★ బిరుదులు: ధర్మతృరుడు, జనాశ్రయ, అవిసిత వివిధ దివ్య.

**నాల్గవమాధవవర్మ:** విష్ణుకుండినీల రాజధానిని ఇంద్రపురం నుండి కృష్ణాజిల్లా త్రివర్ణ నగరానికి మార్చాడు.

**మంచెన భట్టారకుడు:** ఈ రాజ్యములో చివరివాడు.

★ కునాల సరస్సు యుద్ధంలో మంచెనభట్టుని సంహరించి 2వ పులకేశి ఈ రాజ్యంను ఆక్రమించడంతో ఈ సామ్రాజ్యం అంతమైనది.

**ముఖ్యంశాలు:**

★ విష్ణుకుండీనులు కృష్ణాజిల్లాలో మొగల్‌రాజపురంలో 5 గుహలను, ఉండవల్లిలో 3 గుహలను నిర్మించారు.

★ మొగల్ రాజపురంలో 5 గుహలలో 3 గుహలు సాధారనవైనవికాగా, 4వది దుర్గగుహ, 5వది శివతాండవగుహ. ఈ 5దవ గుహలోనే అర్ధనారేశ్వర ప్రతిమకలదు. ఇదే ఆంధ్రదేశంలోని ప్రథమ అర్ధనారీశ్వర ప్రతిమ.

★ మొగల్ రాజపురంలోని 5 గుహలలోని పెద్దది శివతాండవ గుహ.

★ ఉండవల్లిలో 3 గుహలలో మధ్యస్త గుహపెద్దది. ఈ గుహపై ఉత్పత్తి పిడుగు అనే కథనం కలదు. ఈ గుహపై పూర్ణ కుంభం చెక్కబడింది.

★ విష్ణుకుండినుల చివరి పాలనా కాలంలో పూర్వమీమాంస సూత్రకారుడైన కుమారభట్టు అతని శిష్యుడు ప్రభాకర పండితుడు ఉన్నట్లుగా తెలుస్తుంది.

★ తెలుగుదేశంలో ఘటికాస్థానంల ప్రస్తావన తొలిసారిగా విష్ణుకుండినుల శాసనంలో కనిపిస్తుంది. ఘటికా అనగా ఉన్నత విద్యాకేంద్రాలు, పండితులు కొలువుతీర ప్రదేశం.

★ ప్రభోద చంద్రోదయం అనే గ్రంథాన్ని నంది మల్లయ్య, ఘంటసింగనలు రచించాడు. (వీరు తొలి జంట కవులుగా ప్రసిద్ధి).

## 10. పల్లవులు

★ శాతవాహనుల తర్వాత వారి సామ్రాజ్యంలోని ప్రాక్ దక్షిణ దిశలో విజృంభించిన వారు మరియు శాతవాహన అనంత రీకులలో గొప్పవారు పల్లవులు.

★ పల్లవుల అధికార చిహ్నం : సింహం

★ పల్లవుల అధికార గోత్రం : భరద్వాజ గోత్రం

★ పల్లవులు ఆంధ్రులు అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు:

★ నెలటూరి వెంకటరమణయ్య, ఆర్. గోపాలన్ మరియు టి. వి. మహాలింగం.

★ వీరి మొత్తం శాసనాలు – 16

★ ప్రాకృతభాషకు సంబంధించినవి – 4 (ఇవి ప్రాచీన పల్లవుల గూర్చి వివరిస్తాయి).

★ సింహవర్మ: ప్రాచీన పల్లవుల మూల పురుషుడు.

★ ఇతని యొక్క శాసనం : మంచికల్లు శాసనం (గుంటూరు)

★ ఇతని బిరుదు : వీరకుర్చ లేదా వీరకుర్చవర్మన్.

★ ఇతని మొదటిపరిపాలనా కేంద్రం – మంచికల్లు (పల్నాడు సమీపంలో)

★ శివస్కందవర్మ: సింహవర్మ తన కుమారుడు శివస్కందవర్మను ఆంధ్రప్రాంతంపై తన ప్రతినిధిగా నిలిపాడు.

★ మొదటగా "ధర్మమహారాజు" అనే బిరుదాన్ని పొందిన పల్లవరాజు – శివస్కందవర్మ.

★ శివస్కందవర్మ శాసనం – మైదవోలు తామ్రశాసనం (గుంటూరు)

★ హిరహాడగళ్ళి శాసనం (బళ్ళారి)

★ 2వ సింహవర్మ: ప్రాచీన పల్లవ రాజుల్లో గొప్పవాడు 2వ సింహవర్మ. ఇతని గురించి సింహనంది రాసిన లోకవిభాగ అనే జైనగ్రంథం తెలుపును.

★ సముద్రగుప్తుని దక్షిణభారత దిగ్విజయ యాత్రలో గొప్ప దక్షిణభారత రాజుగా అలహాబాద్ శాసనంలో పేర్కోనబడినవారు కంచిని పాలించే ప్రాచీన పల్లవరాజు విష్ణుగోపుడు.

★ త్రిలోచన పల్లవుడు అనే ఈ వంశరాజు అడవులను నరికి చదునుచేసి వ్యవసాయోగ్యంగా మార్చి 'కడునెట్టి' అనే బిరుదాన్ని పొందాడు. ఇతడు చేబ్రోలులో కడునెట్టేశ్వరాలయమును నిర్మించాడు.

★ త్రిలోచన పల్లవుడు ఉత్తరభారత్‌నుంచి బృహత్‌రనులు అనే బ్రాహ్మణులను రప్పించి కర్మ రాష్ట్రంలో నిలిపి ఆంధ్ర బ్రాహ్మణులను తీర్చిదిద్దాడు. వీరు ఆంధ్ర బ్రాహ్మణుల మూలపురుషుడు.

★ కరికాళచోళుడు త్రిలోచన పల్లవున్ని బంధించి తమిళనాడుకు తీసుకెళ్ళి కావేరి నదిపై నిర్మించే ఆనకట్టకు మట్టిని వెయించాడు.

★ త్రిలోచనపల్లవుడు నిర్మించిన దేవాలయాలు కడప జిల్లాలో పుష్పగిరి, కమలాపురం, కొండరుద్వేలయాలు.

## 11. రేనాటి చోళులు

★ మూలపురుషుడు : నందివర్మ

★ వీరి రాజభాష : తెలుగు

★ వీరి రాజ్యం : రేనాడు (కడప, కర్నూలు మరియు చిత్తూరు జిల్లాలు కలిసిన ప్రాంతం)

★ తెలుగు భాషలో ఎక్కువ తెలుగు పదాలతో కూడిన కలమల్ల శాసనంను వేసిన రేనాటి చోళరాజు ధనుంజయుడు.

★ ధనుంజయుడు క్రీ.శ. 575 లో కల్లమల్ల అనే గ్రామంలో మొదటిశాసనం వేయించాడు.

★ ఇది తెలుగులో వేయించిన మొట్టమొదటి శాసనం.